జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 45
6-11-1987
శుక్రవారం
10 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ఏమిచూచాడు? ఏమిఇచ్చాడు?

నెల్లూరుజిల్లాను అతలా కుతలం చేసి వెళ్ళిన పెనుతుఫాను బీభత్సాన్ని పరామర్శించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 5 తేది నెల్లూరులోవచ్చి వాలారు: ఆయన ఇక్కడ గడిపింది కేవలం 75 నిమిషాలు మాత్రమే. మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్‌లో ఆయన వచ్చిదిగారు; ఒంటిగంటా 15 నిముషాలకు తిరిగి హెలికాప్టర్ ఎక్కి వెళ్ళిపోయారు. ఇంత తక్కువ వ్యవధిలో ఆయన తుఫాను బీభత్సం ఏమి చూశారో, అధికార్లతో ఏమి మాట్లాడారో; బాధితులకు ఏమి ఇచ్చారో మరి; ముఖ్యమంత్రి వచ్చి పోయారు అని చెప్పుకోడానికి మాత్రమే వచ్చినట్టుంది.

ముఖ్యమంత్రిని తీసుకువచ్చిన హెలికాప్టర్ ఒంగోలులో గురువారం ఉదయం 10-16 కు దిగిందట, 11 గంటలకు ఒంగోలులో బయల్దేరిందట ఆ సమయంలో నెల్లూరులో దట్టంగా మబ్బులు కమ్ముకుని జోరున వర్షం కురుస్తోంది. అయితే ఆ టైముకు ఒంగోలులో వర్షం లేదట. మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు ముఖ్యమంత్రిని తీసుకువచ్చిన హెలికాప్టర్ పెరేడ్ గ్రౌండ్స్‌లో దిగింది.

వచ్చేదారిలో ముఖ్యమంత్రి కావలి, చిట్టగుంట, అల్లూరు, కొడవలూరు, విడవలూరు, రామతీర్థం, ఇనమడుగు, ప్రాంతాలను హెలికాప్టర్ నుండి తొంగి చూశారట. అదీఆయనచేసిన సర్వే.

హెలికాప్టర్ ముందుగా ఎట్లాంటి వార్నింగ్ సిగ్నల్స్ లేకుండానే నేల వాలింది. హెలికాప్టర్లోంచే జనాన్నిచూసి చెయ్యి వూపుకుంటూ దిగారాయన. వెంటనే అక్కడేవున్న షామియానాలో అధికార్ల సమావేశమన్నారు; ఇంతులో తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, యాచేంద్ర, బల్లి దుర్గాప్రసాద్, జి. ప్రజ పరిషత్ ఛైర్మన్ జెగ నారసింహారెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతా నర్దుకుని, కూచుని తేనీరు సేవించి, చర్చలు ప్రారంభించబోతుండగానే 12-10 కి హోరున కుంభవృష్టి ప్రారంభమైంది. గ్రౌండ్‌లో ఎన్టీఆర్‌నుచూడ్డానికివచ్చి నిలబడిన పిల్లమూకతోసహా జనం అంతా పిలపిలమంటూ షామియానాల్లోకి దూరబడ్డారు. దాంతో చర్చలు అర్ధాంతరంగా ముగించి ఎన్టీఆర్ టోపులేని తీపు ఎక్కి గొడుగువేసుకుని, చేతులూపుతూ బయల్దేరారు. వెంట రెవిన్యూమంత్రి శ్రీనివాసులురెడ్డికూడా!

12-20 కి సోమశిల గెస్టహౌస్‌లో విలేఖరుల సమావేశం వంటిది ఏర్పాటు చేశారు. విలేఖరులను తక్కిన నెల్లిసి కౌన్సిలర్లూ, సంబంధంలేని వాళ్ళూ, వీళ్ళూ మీటింగులో కూర్చున్నారు. అన్నగారి పక్కనే చిరునగవుతో శ్రీనివాసులురెడ్డి ఆసీనులైనారు. సహాయ కార్యక్రమాల గురించి ఇద్దరూ కాసేపు ఊదరగొట్టారు. ఇంతలో అన్నగారికి ఆవేశం వచ్చినట్టుంది. స్వరం మార్చి తన మామూలు స్టైల్‌లోకి పోయారు నిరుపేదలే నా దేవుళ్ళు; కాలేకడుపుకు ప్రసాదం పెట్టడమే నా ధ్యేయం, అందుకోసమే తెలుగుదేశం ప్రభుత్వం అవతరించింది. ప్రజలకోసం కావాలంటే నా ప్రాణాలైనా ఇస్తాను అంటూ ఆవేశంగా, వణుకుతున్న గొంతుతో వూగిపోయారు. ఆ తర్వాత సహాయ కార్యక్రమాల గురించి కొన్ని వివరాలిచ్చారు తర్వాత శ్రీనివాసులురెడ్డి అందుకున్నారు. ఆయనకూడా ఈ

—కొనసా 10 వ పేజీలో

ఇప్పుడెందుకు బ్రదర్!

గ్రామీణ గ్రాంతికర్ధం అవినీతి ఆరోపణలపై దర్యాప్తుజరుపుతున్న విజిలెన్స్ అధికారిని ఒక మాజీ కాంగ్రెస్ మంత్రి మద్రాసుకు తీసుకుపోయి కాంతా కనకాలు సమర్పించారని రెవిన్యూ మంత్రి చేసిన ఆరోపణపై అక్కడ విలేఖరులు హెలిపాడ్‌లో ముఖ్యమంత్రి వ్యాఖ్యానం కోరినపుడు రెవిన్యూమంత్రికి కోపం ముంచుకొచ్చి విలేఖరులపై అంతెత్తున ఎగిరిపడ్డారు. కోపంతో ఊగిపోతూ చూస్తూ "అవును, అన్నాను. నేను నిజమేచెప్పాను. ఇప్పుడు ఆ విషయం ముఖ్యమంత్రికి ఫిర్యాదుచెయ్యడం దేనికి" అని మండిపడ్డారు దాంతో విలేఖరులు "మేము మీతో మాట్లాడ్డం లేదు. ముఖ్యమంత్రిని అడుగుతున్నాము" అని శ్రీనివాసులురెడ్డిని కసురుకొట్టారు. ఈదశలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని దణ్ణంపెడుతూ "ఆవేశపడవద్దు బ్రదర్! నేను తుఫాను పర్యటనకు వచ్చాను. ఇప్పుడు ఆ వివాదాలు దేనికి" అని తప్పించుకున్నారు.



తుఫానుకు ఒక్క అరటిచెట్టూ మిగలలేదు. చెట్లు నేలకొరగిన ఒక అరటితోట ఇది.




నోటికాడికొచ్చిన చెరకు నేలపాలైంది. తుఫాను గాలికి ధ్వంసమైన చెరకు పైరు.

తమాషాగావచ్చి నెల్లూరును తీన్‌తార్ చేసిన తుఫాన్!

వానరాకడ ప్రాణంపోకడ తెలియవనేటి తరతరాలనాటి సామెత ఇంక ఎన్నికాలాలు గడచినా నిత్యసత్యంగా నిలిచే సామెత ఇది. తుఫానుకు సంబంధించి ఇది మరీనిజం! శాస్త్రజ్ఞులు తుఫాను ఫలానిదిశలో ఫలానిరోజుకు ఇంతదూరాన కేంద్రీకృతమై వున్నదని ముందుగా చెప్పగలుగుతున్నారు గాని, దాని పయనాన్ని చివరి నిమిషం వరకూ పసికట్టలేకున్నారు. దక్షిణదిశగా పయనిస్తుందని శాస్త్రజ్ఞులు చెప్తే అది ఉత్తరముఖంగా నడుగు దీస్తుంది; ఉత్తరంగా పోతుందంటే దక్షిణంగా తిరుగుకుంది ఫలానిచోట తీరాన్ని దాటుతుందంటే దానికి ప్రత్యక్ష విరుద్ధంగా ఇంకోచోట దాటుతుంది. తుఫానుకున్నంత చపలచిత్తం వున్నాదవు మనిషికీకూడా లేదనుకొండి!

అక్టోబరు 15 తేది వాయుగుండం ఒంగోలుకు నేరుగా సముద్రంలో కేంద్రీకృతమైవుందని, అది దక్షిణంగా పయనించి నెల్లూరువద్ద తీరాన్ని దాటవచ్చుని ఆకాశవాణి అరగంటకొకసారి ప్రకటనలతో హోరెత్తించి దిబోరు కొట్టించింది. తీరాదూస్తే దిఅర్ధరాత్రంగా కదిలిపోయి

—కొనసా రెవ పేజీలో



నెల్లూరులో ఆత్మకూరు బస్‌స్టాండువద్దనున్న రైల్వే అండర్‌బ్రిడ్జి మార్గం కుటికలవరకు నీటితో నిండిపోయింది.



నీట మునిగిన మొలగొలుకు పైరు

పినాకిని తీరం

వసిజేసే ప్రెసిడెంట్

కావాలి!

జిల్లా కాంగ్రెస్ ధ్యక్షత ప్రస్తుతా నికి మారదనేది తేలిపోయింది. వెంగళ రావుగారి మద్దతు కొంతకాలం గాంధీ భవన్‌ను కూడా పాలిస్తాం; జోడు గుర్రాల స్వారీ సాగిస్తాం!

అధ్యక్షుడు మారకపోయినా, ఉపా ధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్య వర్గ సభ్యులు మారిపోవచ్చు. అట్లనే జిల్లా కాంగ్రెస్ సంఘాల పునర్వ్యవస్థీ కరణ జరగవచ్చునంటున్నారు. మామూ లుగా అయితే ఈ మార్పులన్నీ రాష్ట్ర కాంగ్రెస్ ధ్యక్షుడే ఈపాటికే జరిపి వుండాలి. కాని చివరకు ఆయన అభీష్ట ప్రకారమే జరవవచ్చునేమో కాని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ రాజీవ్ గాంధీ ఈ విషయంలో ఆయ నకు స్వేచ్ఛనిచ్చినట్టులేదు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధుల పదవులు కొంతకాలంగా ఢిల్లీలో వున్నట్టున్నాయి. మార్పులు, చేర్పులు ఎప్పుడు జరుగు తాయో, ఆ మార్పులు ఎప్పుడు అమ లుకు వస్తాయో తెలియదు.

పిసిసి కార్యవర్గం సంగతి మామూలు కాంగ్రెస్ వాదికి పెద్ద విషయం. అయినా దాని మార్పుచేర్పుల ఫలితం కాంగ్రెస్ వాదులందరూ అనుభవించాల్సిందే కాబట్టి, నియమింపబడేవారు పేరుకు పెద్దలు, ఇష్టులు కాకుండా సంస్థ పున రుజ్జీవనానికి నిరంతరం కృషిచేసేవారుగా వుండాలని కోరుకుంటారు; అది సహజం కూడా. వెంగళరావుగారు కూడా మొదట కొన్ని పొరపాట్లు చేశారు; సంస్థ శ్రేయస్సుకు కాకుండా, వ్యక్తులపట్ల తన కున్న అభిమాన దురభిమానాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆయన కార్యశైలి, వివేకానికి గతానుభవంతో ఈసారి అటు వంటి పొరపాట్లు చేయరనే ఆశించవచ్చు.

పిసిసి కంటే ముందు జిల్లా కాంగ్రెస్ సంఘాల పునర్వ్యవస్థీకరణ జరగవచ్చు ననే వార్త దినపత్రికలలో వచ్చింది. దానికోసం ఢిల్లీ నుంచే 'క్లియరెన్స్' రావాలట. అది ఎప్పుడువస్తే, జిల్లా కాం గ్రెస్ సంఘాల మార్పు అప్పుడు జరిగి పోతుంది. ఏమైనా జిల్లా కాంగ్రెస్ సంఘాల విషయంలో వెంగళరావుగారు పాతవైఖరికి స్వస్తిచెప్పి విశాలదృష్టిని ప్రదర్శించి ప్రశంసలందుకోవాలని నా ఆకాంక్ష. పునర్వ్యవస్థీకరణ నెల్లూరులో కూడా మార్పు సంభవిస్తుంది అంటే కె. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షత అంత మవుతుంది. ఆయన స్థానంలో వెంగళ రావు దృష్టిలో ఎవరున్నారో? అధ్య క్షుడుగా వ్యక్తి ఎవరనేది ప్రశ్నకాదు. వ్యక్తిగతంగా సుబ్బారెడ్డిగారి విషయంలో ఎవ్వరికీ ఎటువంటి ఆక్షేపణాలేదు; పనిచేయలేరని, కాంగ్రెస్‌సంస్థను జిల్లాలో సజీవంగా నడపలేరని; స్వాతంత్ర్యం అధికపాళ్ళలో వుండినదనేదే ఆయన అర్హతపట్ల వుండిన తీవ్ర అసంతృప్తి! అందువల్ల వెంగళరావుగారు ఈ సుబ్బారెడ్డిని తీసివేసి ఇంకో సుబ్బారెడ్డిని తెచ్చిపెట్టుకుంటే మార్పు అనవసరం. పనిచేసే ప్రభుత్వం ఇవ్వగలనని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు. అదేవిధంగా వెంగళరావుగారు కూడా పనిచేసే ప్రెసిడెంటును ఇవ్వగలరు. జిల్లా కాంగ్రెస్‌ను ప్రక్షాళనం చేసి చైతన్యవంతంగా నడపగలిగిన, పరు గెత్తించగలిగిన ప్రెసిడెంట్ కావాలి. ఆ వ్యక్తి జిల్లావ్యాప్తంగా తిరిగేవుండాలి, సంబంధాలు కలిగివుండాలి. సహకార ఎన్నికలలో ఉత్సాహంగా పనిచేసి జిల్లా పట్ల పూర్తి నిబద్ధత కలిగి వుండాలి; అంతకీ ఇందు బాధ్యతగా, తొందరపాటులేకుండా సంయమన దృష్టితో వ్యవహరించగలిగిన వాడు కావాలి. ఈ లక్షణాలు కలిగిన వ్యక్తి అయితే జిల్లాకాంగ్రెస్ ఆవస రాలు పూరింపబడతాయి. అటువంటి వ్యక్తి ఎవరు? కార్యకర్తలకు కూడా సార్థకమైన వ్యక్తినే నిర్ణయించాలి.

ఇంకా వ్యవధివుంది కాబట్టి వ్యక్తు లనుగూర్చి ఊహాగానాలు చెయ్యవచ్చు. అభ్యర్థులనుగూర్చి ఇంకా నొక్కివక్కా ణించుట ఈ వ్యాసంలో అనవసరం. అప్పుడే కొందరు ప్రయత్నాలు ప్రారం భించినట్లు తెలిసింది. అటువంటివారి ప్రయత్నాలను వెంగళరావుగారు లొంగ కుండా, జనార్దనరెడ్డిని దూరంగావుంచినా జిల్లాలో కాంగ్రెస్ గతి మున్ముందుకూడా అధోగతే కాబోతుంది! నేనిమాటలు వ్యక్తుల పట్ల అభిమానంతోనో, దురభి మానంతోనో చెప్పడంలేదు; సంస్థ పూర్వ స్థితికి రావాలనే బలమైన ఆకాంక్షతోనే వ్రాస్తున్నాము.

"నీకు సిగ్గులేదు,

నాకు ఎగ్గులేదు"

నీకు సిగ్గులేదు, నాకు ఎగ్గులేదు అంటారే ఆవిధంగా వుంది మహారాజ

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు ఏ ఛాయ అని అడిగిన ఆ పార్టీలో చేరడం తెలుగుదేశంలో వుండేది ఘర్షణ ప్రేమ శక్తులు అని ప్రగల్భాలు పలికే రాజర్షి రామారావు సిఫారసు చంద్రశేఖరరెడ్డిని తిరిగి పార్టీలోకి తీసుకోవడం! రామారావు గారికి పాదరస ప్రదర్శనలలో అనర్గ ళంగా అనర్థంగా కాంగ్రెస్‌ను తిడతారు కాని, ఆయన చేసేకనుల చూస్తుంటే కాంగ్రెస్ ఎన్నో రెట్లు మేలనిపిస్తుంది. నిందించడంలోనేగాదు, నీతిబాహ్యంగా వ్యవహరించడంలోను తెలుగుదేశం కాంగ్రెస్‌ను డిగ్రీకాట్ రాకుండా చేసింది!

చంద్రశేఖరరెడ్డిని పార్టీనుండి ఎం దుకు తొలగించినట్లు, మళ్ళీ ఎందుకు చేర్చుకున్నట్లు? అందుకు తెలుగుదేశం నాయకులు చెప్పే సంజాయిషీ దొంగలు పడిన ఆరునెలలకు కుక్కలు మొరిగి నట్లుగా వుంది. శ్రీనివాసులురెడ్డిగారిని బహిరంగంగా విమర్శించినందుకు చంద్ర శేఖర రెడ్డి మీద చర్యతీసుకున్నామని తెలుగుదేశం అధినాయకులు చెప్పారు. చంద్రశేఖరరెడ్డి శ్రీనివాసులురెడ్డిని విమ ర్శించింది సొసైటి ఎన్నికలసమయంలో; సొసైటి ఎన్నికలు జరిగింది చంద్రశేఖర రెడ్డి శ్రీనివాసులురెడ్డిని విమర్శించింది జూలైలో; ఆయన్ను పార్టీనుండి తొలగిం చింది ఆగస్టులో. రెంటికి పొంతనవుందా? అధినాయకుల సంజాయిషీ సరైనదే అను కుందాం; గంగాధరంమీద ఎందుకు చర్య తీసుకున్నట్లు? దానివుద్దేశ్యం వేరుగావుండి వుండాలని నావూహ. మొదట తమ్ము డితో తగువుపెట్టుకున్న చంద్రశేఖరరెడ్డి సెంట్రల్‌బ్యాంక్ అధ్యక్షపదవి అధ్యక్ష రి

—తరువా 8 వ పేజీలో

పురపాలక సంఘ కార్యాలయము, కావలి.

ఆర్ ఒ. సి. నం. 4752/86/ఎ1 తేది 26-10-1987

కావలి పురపాలక సంఘము - ప్రకటన

కావలి పురపాలక సంఘము వారిచే చిన్న మరియు మధ్యతరహా పట్టణముల సమగ్రాభివృద్ధి పథకము క్రింద (ఐ. డి. ఎస్. ఎం. టి). కావలి పట్టణమునందు ఉదయగిరి రోడ్డులో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషనుకు ఎదురుగా సర్వే నం. 2082/2 నందు ఇండ్లు నిర్మించుకొనుటకు ప్లాట్లను విక్రయ పద్ధతిలో కేటాయింపు చేయుటకు ప్రజల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు స్థలమునందు నీటి సరఫరా, డ్రయినేజి, ఎలక్ట్రిసిటి, పోస్టాఫీసు, రోడ్లు బ్యాంకు, షాపింగు కాంప్లెక్సు, పాఠశాల, హాస్పిటలు సౌకర్యము మరియు కమ్యూనిటి వసతులు కల్పించ బడును.

స్కీము వివరములు

వ. నెం.	వివరములు	ఆర్థికముగా వెనుకబడిన తరగతులు	తక్కు ఆదాయం గల తరగతులు	మధ్యతరహా ఆదాయం గల తరగతులు	అత్యధిక ఆదాయం గల తరగతులు
1)	అర్జీదారుని నెలసరి ఆదాయము	రు 700/- వరకు	రు 701 నుండి 1500/- వరకు	రు 1501 నుండి రు 2500 వరకు	రు 2500/- పై ఆదాయం
2)	ప్లాటు సైజు	20'×40'	40'×60'	45'×60'	72'×50
	అంకణములు	11 అం	33 అం	37½ అం	50 అం
3)	ఉజ్జాయింపు ప్లాటు ఖరీదు	రు 6600/-	26600/-	30,000/-	72,000/-
4)	ప్లికేషను ఫారమునకు చెల్లించవలసిన డిపాజిట్టు	660/-	2660/-	3000/-	7200/-
5)	ప్లాట్ల వివరము	224	129	94	34

గమనిక :- 1. దరఖాస్తు ఫారములు, స్కీము వివరములు తెలియజేయు పుస్తకము పురపాలక సంఘము పనిచేయు దినములలో రు. 10/-లు (తిరిగి వాపసు ఇవ్వబడదు) పురపాలక సంఘ ఖజానాలో తేది 7-11-1987 నుండి 6-12-1987 తేది సాయంత్రము 5 గంటల వరకు పొందవచ్చును. పోస్టు ద్వారా దర ఖాస్తు ఫారములు పొందదలచినవారు రు. 15/-లు మనిఆర్డరు "కమీషనరు, కావలి పురపాలకసంఘం, కావలి" (పోస్టు ఆర్డరులో) చెల్లించి పొందవచ్చును.

2. ధరావత్తు (ఎర్నెస్టు డిపాజిట్టు, వడ్డీ రహితమైన) కమీషనరు, కావలి పురపాలక సంఘము పేర డిమాండు డ్రాఫ్టు రూపేణ (ఏ జాతీయబ్యాంకు ద్వారా అయినా) పొంది డ్రాఫ్టును దరఖాస్తుతో జతపరచవలెను. దరఖాస్తు ఫారముతో పాటు ఆదాయపు సర్టిఫికేటు, వయస్సు సర్టిఫికేటు, పట్టణములో ఇల్లు లేదని తెలియజేయు సర్టిఫికేటు, కులము సర్టిఫికేటు (ఒకవేళ దరఖాస్తుదారుడు ఏదైనా రిజర్వేషను కోరుకున్న యెడల) కుటుంబ వివ రములు మొదలగునవి జతపరచవలెను.

3. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు స్వీకరించుటకు ఆఖరు తేది 6-12-1987 సాయంత్రము 5 గంటల వరకు డిపెన్సు (రక్షణ దళములు) బి. యస్. యఫ్ (సరిహద్దు రక్షణ దళములు), రెగ్యులర్ ఆర్మీలలో పనిచేయుచున్న వారు తమ దరఖాస్తులను 6-1-1988 తేదిన గాని అంతకు ముందుగా గాని పంపు కొనవచ్చును. చివరి తేది తరువాత పై కారణంతో దరఖాస్తు ఫారములు గాని, సర్టిఫికేట్లు గాని అంగీకరించబడవు. (రక్షణ దళాలలో పనిచేయువారు ఇతర సర్టిఫికేట్లతో బాటు తమ సర్వీసు సర్టిఫికేట్లను విధిగా దరఖాస్తుకు జతపరచవలెను).

డి. లక్ష్మీనారాయణ రెడ్డి
కమీషనరు, కావలి పురపాలక సంఘము

తరంగాలు

పిచ్చివాడని పిలవవద్దు!

దేవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీని వాసులు రెడ్డిని పిచ్చివాడని పిలవడం ఏమీ బాగాలేదు. ఆరుకోట్ల ఆంధ్రుల ప్రభుత్వంలో ద్వితీయాధినేతను పట్టు కుని మతితప్పినవాడని ప్రచారం చేయడం ఏమి సంస్కృతి? రామారావు మన పత్రికలు, నాయకులు మరీ మొరటు దేరిపోతున్నారు; రాజుగారికంటే రాణీ వారి ఆయువు ఎక్కువని కువ్విర్తంగా నిజాన్ని చెప్పడం ఐదులు, రాజుగారు తొందరగాచస్తారని పెడసరంగా పల్కడం అలవాటు చేసుకుంటున్నారు:

ఇంటిగుట్టు బయటకు పొక్కకూడదనే విషయంకూడా విస్మరిస్తున్నారుమనవాళ్లు. అట్నే శ్రీనివాసులురెడ్డి సంగతికూడా దాచిపెట్టుకోకుంటే, పొరుగు రాష్ట్రాలలో మనకెంత నామర్ద! మంత్రిమండలిని వారితో మంత్రి వర్గం నడుస్తున్నదని ఇరుగుపొరుగున వుండేవారికి తెలిస్తే ఎంత నవ్వులపాలౌతాం మనం? తెలుగు పత్రికలు ఎన్ని కారుకూతలుకూసినా, ఇంగ్లీషు పత్రికలేవి రెవిన్యూ మంత్రి మానసిక స్థితిపై సందేహాలు వ్యక్తం చేసే వ్రాతలుకాని, ప్రకటనలుకాని, ప్రచురించకూడదని ఎన్టి రామారావు ఒక ఆర్డరు పాస్ చేయడం అవసరమేమో! లేకుంటే తెలుగు సమాచారం తప్ప మరే పత్రికా తెలుగుదేశంలో వుండటానికిలేదని ఒక తెలుగు శాసనం పుట్టిస్తే, పీడా పోతుంది!

నాకు శ్రీనివాసులురెడ్డిపైకంటే ఆయన కుమారుడిపైనే ఎక్కువ జాలి. ప్రసన్న కుమారరెడ్డికి రాజకీయాలలో పైకెగబాకే ఆశ పుష్కలంగావుంది. తండ్రిగారి రాజ కీయానుభవం, కుటుంబ ప్రతిష్ఠ, పలుకు బడి, నిచ్చెనమెట్లుగా వాడుకుని పైకెళ్ళ లనేది ఆయన తపన. కాని పత్రికలు అనవసరంగా మంత్రికి మచ్చ తగిలిస్తే, అది కుమారుడి భవిష్యత్తు ఎంత గొడ్డలిపెట్టు అవుతుందోనని నా భయం!

—దోలేంద్ర

జమీన్‌రైతు

ధిక్కారం కాదా?

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుగారిపై హైకోర్టులో ద్రోణంరాజు సత్యనారాయణ దాఖలుచేసిన నాలుగు రిట్ పిటిషన్లలో కోర్టు రెంటింటిని త్రోసివేసి, రెంటిని విచారణకు స్వీకరించింది. త్రోసిపేసిన వాటికి సంబంధించికూడా కోర్టుకు విచారణాధికారం లేదనే కారణంతో త్రోసివేయబడినవేకాని, ముఖ్యమంత్రి పక్షంగా దాఖలైన సమాధానంమీద న్యాయమూర్తి చేసినవ్యాఖ్య ఒకవిధంగా రామారావుగారిమీద 'స్ట్రిక్చర్' క్రిందకు రాదా అనే సందేహం కలుగుతున్నది. ఆ రిట్ పిటిషన్లు స్వీకరింపబడలేదు కాబట్టి న్యాయమూర్తులు కోర్టులో వెలిబుచ్చిన మాటలపై వ్యాఖ్యానాలు చేయడం అనుచితం; అందువల్ల ఆ ప్రసక్తి వదలివేస్తాం.

కోర్టు స్వీకరించిన తక్కిన రెండు రిట్ పిటిషన్లు వ్యక్తిగతంగా రామారావుగారికి సంబంధించినవి. ఆయనకు సంబంధించిన ఇళాకంటాక్స్, సంపదపన్ను, విదేశీమారకద్రవ్య చట్టంక్రింద రామారావుమీద వున్న ఆరోపణలను విచారించుటకు ఒక ప్రత్యేక కమిషనును నియమించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలనేది ఆ రెండు రిట్ పిటిషన్ల సారాంశం.

రిట్ పిటిషన్లు విచారణకు స్వీకరింపబడడమంటే అవి విచారణార్హమైనవని కోర్టు భావించడమన్నమాట. విచారణానంతరం తీర్పు ఏవిధంగావుంటుందో వూహించలేము. కాని, సత్సాంప్రదాయాలకు, నీతినియమాలకు విలువయిచ్చే ఏ వ్యక్తి అయినా కోర్టు తీర్పు వెలువడేంతవరకు అధికారం నుండి తప్పుకొని ఆదర్శాన్ని నెలకొల్పాలి. కాని రామారావుగారు హైకోర్టు తీర్పుమీద వ్యాఖ్యానిస్తూ న్యాయనిర్ణేతలు ప్రజలేనని వాక్రుచ్చారు. ఇది తీవ్రమైన, ప్రమాదకరమైన ధోరణి అని చెప్పకతప్పదు. రామారావుగారి అభిప్రాయంలో కోర్టుతీర్పు తనను బద్ధగించదని, దాన్ని తాను ఖాతరుచేయవలసిన అవసరంలేదనే భావం ఆయన మాటలలో ధ్వనిస్తుంది. ముఖ్యమంత్రి ఆ మాట అన్నది నిజమైతే అది కోర్టుపట్ల అమర్యాదకరంగా, అగౌరవకరంగా, ధిక్కారంగా వ్యవహరించినట్లు కాదా?

రామారావుగారికి కోర్టులంటే మొదటినుండి గడ్డిపరకతో సమానం. న్యాయమూర్తులను, న్యాయస్థానాలను ఆయన అధికారానికి వచ్చినప్పటినుండి నిర్లక్ష్యంగా చూస్తున్నాడు; చులకనగా మాట్లాడుతున్నాడు. అందువల్లనే రామారావుగారు అధికారంలో వున్న ఈ నాలుగేళ్ళలో కోర్టుతీర్పులు తనప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నివచ్చినా చలించలేదు; అవి తనకు, తనప్రభుత్వానికి సంబంధం లేనివన్నట్లుగా తుడిచివేసుకొనిపోతున్నాడు; నిక్షేపంగా అధికారంలో కొనసాగుతున్నాడు. ఆత్మగౌరవము, రోషము, నైతిక విలువలు ఏమాత్రంవున్నా రామారావుగారు ఈ నాలుగేళ్ళలో ఎన్నిసార్లు రాజీనామాఇచ్చి వైదొలగవలసివచ్చేదో లెక్కపెట్టలేము. రాజర్షికి అట్లాంటి నీతిసూత్రాలన్నీ వర్తించవనుకున్నారేమో?

రాజ్యాంగము, కోర్టులు, చట్టాలు నిబంధనలు తనకు లాభదాయకంగా, తన ప్రభుత్వానికి అనుకూలంగా వున్నంతవరకే రామారావుగారు వాటికి విలువ ఇచ్చేటట్లుంది, వాటిని పాటించేటట్లుంది కాని; అవి తన ప్రయోజనాలకు ఏమాత్రం విరుద్ధమైనా ఆయన తృణీకరిస్తారేమో ననుకోవలసివస్తున్నది. మాట్లాడితే ఆరుకోట్ల ఆంధ్రులంటాడు; తాను ఆరుకోట్ల ఆంధ్రుల ప్రతినిధినంటాడు; వారే తనకు దైవసమానులంటాడు; వారి తీర్పే తనకు శిరోధార్యమంటాడు; ఆరుకోట్ల ప్రజల పేరుతో ఏమిచేసినా, ఎట్లా వ్యవహరించినా చెల్లిపోతుందనేది ఆయన విశ్వాసంగా వున్నట్లుంది.

ఆరుకోట్ల ప్రజల ప్రతినిధి ననుకోవడం ఆయనకు ఆత్మసంతృప్తినిచ్చే వూతపదమైతే ఎన్నిసార్లు ఏకరువుపెట్టుకున్నా ఆక్షేపణ లేదు. కాని ఆ ఆరుకోట్ల ప్రజలు న్యాయస్థానాలపట్ల అవిధేయంగా ప్రవర్తించడానికి రామారావుగారికి అధికారమివ్వలేదు. ముఖ్యమంత్రి అంతటి బాధ్యతగలవ్యక్తి కోర్టులపట్ల తరచు చులకనగా మాట్లాడుతుంటే సామాన్య విద్య వివేచనాజ్ఞానంలేని ప్రజలమీద దానిప్రభావం తీవ్రంగా వుంటుంది. కోర్టులపట్ల రామారావుగారి ధిక్కారధోరణి అరికట్టబడటం అవసరం.

జమీన్‌రైతు

5-11-1937

నెల్లూరు మునిసిపాలిటీ

(విమర్శకుడు)

కమిషనరు

మునిసిపల్ కమిషనరుగారు హోస్‌పేటనుండి వరకదత్తుడ్రివారు సింహపురి ప్రవేశించారు. వీరు పాలించి వచ్చిన హోస్‌పేట కోటు బాగుండలేదని ప్రభుత్వం నిన్న మొన్ననే విమర్శించింది. ఇక్కడనైనా బాగుచేసి మంచి పేరుపొందుదురని మా యాశయం.

కాలేజి కమిటీ

వెంకటగిరి రాజాగారి కాలేజీ కమిటీ సెక్రటరీ పదవి పెద్ద వివాదగ్రస్తంలో చిక్కొన్నది. కొంత కాలము అవిచ్ఛిన్నంగా సెక్రటరీ పదవిని నిర్వహించిన మాతభూమిగారు దివంగతులు కాగానే ఆ కిరీటం ధరించి పాలనము తగిలించుకోవాలని రాజా సాహెబులవారి హుకుం. పాపం! పట్టాభిషేకం తొందరలో రూల్సు చదువుకోకుండా దివాన్ బహద్దరు నియోగ కత్తి ఈ కమిటీకి పెద్ద గండమై తోస్తున్నది. ఏమౌతుందో?

వెంకటగిరిగారూ!

కట్టాభిషేకానికి పిలిపించిన పత్రికావిలేఖరులలో కొందర్ని ఆహ్వానించి, కొందర్ని ఆహ్వానించలేదని వారిలో వారు విచారిస్తున్నారేమి! ఏమిటీ పక్షపాతం?

గోపాలురెడ్డిగారూ!

కనుపర్తిపాడు పంచాయితీవారు "వాహిని - ఆంధ్రపత్రిక - గృహలక్ష్మి - జమీన్‌రైతు" పత్రికలు తెప్పించుకోవడానికి అనుమతి అడిగితే "ఆంధ్రపత్రిక-గృహలక్ష్మి" కి మాత్రం అనుమతిచ్చి "వాహిని-జమీన్‌రైతు" యీ రెండు పత్రికలను తెప్పించరాదనే తమ కీర్తి ఉద్యోగి గణం. పంచాయితీ వారు ఇష్టపడ్డ పత్రికలు తెప్పించుకోవడానికి అధికారం ప్రసాదించడం అవసరంకాదూ?

50 ఏళ్ల క్రితం ఈవారం

వారి మాటమీద పారదరు వేసిన ఫర్మానాగా వుంటుందని కమిటీవారనుకోని సెక్రటరి ఎన్నికను 7-11-37 తేదికి వాయిదా వేసుకున్నట్లున్నది. అది యుద్ధ ప్రారంభమో? యుద్ధాంతమో? చూడాలి.

కాలేజిని వెంకటగిరికి మారుస్తారని, సి. ఆర్. రెడ్డిగారు వెంకటగిరి వగలున్నగూడ యందు నిమిత్తం ఆయితే మాయిపి చేకానే రూమరు వైతీక,

"ఆయనను ఇడియట్, స్కౌండ్రల్ అని మేము అనదల్చుడంలేదు"

రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎందుకు నన్ను, శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిని నోటికి వచ్చినట్లు తిరుతున్నాడో మాకు అర్థం కావడంలేదు. మమ్ములను తిట్టి ఆయన ఖరదా తీర్చుకోవాలని భావిస్తున్నాడేమోగాని, మేము బాధపడడంలేదు. మంచివారు తిడితే శాపం అవుతుందని చెడ్డవారు తిడితే మంచే జరుగుతుందని పెద్దలు అంటారు; అందువల్ల శ్రీనివాసులురెడ్డి తిట్లను మేము ఆనందంగా స్వీకరిస్తున్నాము. ఇటీవల శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ రోశయ్యను వారు పట్టి పూల్ అని ఆప్రజాస్వామ్యభాషలో తిట్టాడు. అట్లని మేము శ్రీనివాసులురెడ్డిని ఇడియట్, స్కౌండ్రల్ అంటే మర్యాదేనా? తిప్పి తిడితే ఆయనతో మేమూ సమానం అవుతాము. కాంగ్రెస్ పార్టీకి ఒక సంస్కృతి వుంది. అందుకే మేము ఆ మాటలు ఆయనను అనడంలేదు. శ్రీ ఆదిమూర్తి వేసిన కరపత్రాలకు అనవసర ప్రాముఖ్యత ఇచ్చి వయస్సుమీరిన పిల్లకాయ డా॥ శ్రీనివాసులురెడ్డి, దేగా నారసింహారెడ్డి, సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదం. పాతం కారుతో ఒక పసిబిడ్డ శ్రీనివాసులురెడ్డి కారుకిందపడితే కసాయిగుండెతో ప్రవర్తించాడు. ఆ హరిజన కుటుంబంగోడు తగిలి అప్పటినుండి శ్రీనివాసులురెడ్డికి తగిలింది.

పసల పెంచలయ్య

మాజీ ఎం. పి., నెల్లూరు

జనవాణి

ఇంక తుఫాను మంత్రులా?

రెండోతేదీ రాత్రి తుఫానువల్ల జిల్లాలోని వేలాది ఎకరాల్లో అరటి, నిమ్మ ఆకుతోటలు పూర్తిగా నేలమట్టం అయినాయి. చిల్లకూరు మండలంలో ఏరూరు, మోమిడి గ్రామంలోనే లక్షలాది రూపాయల విలువచేసే అరటితోటలు పూర్తిగా నేలమట్టం అయినాయి. ఇటీవల కరువు దృష్ట్యా మన ముఖ్యమంత్రిగారు కొందరిని కరువు మంత్రులను వేసి రైతులను ఉద్ధరించారు. గత పదేళ్ళుగా నెల్లూరుజిల్లా తుఫానుతో కృంగిపోతున్నది. మొన్న మళ్ళీ తుఫాను విరుచుకు పడితే. ఇక తుఫాను మంత్రులను నియమించి బాధితులను ఆదుకోండి!

గూడూరు -పెలేటి గోపాలరెడ్డి

బి. జె. వై. ఎం.

అధ్యక్షుడు

హాస్టళ్లా? ఛీఛీ!

మాసిన గుడ్డలు, చింపిరి జుట్టు, దురద, గజ్జి వంటి చర్మవ్యాధులతో మీకెవరైనా కనిపిస్తే వాళ్ళు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ పిల్లలే. చాలీచాలని స్కాలర్‌షిప్పులు, కూలిపోయే బిల్డింగుల్లో కాపురం, రోగం వచ్చినా వైద్యసౌకర్యం లేని దౌర్భాగ్యం, కంపుగొట్టే తిండి.... ఇదీ హాస్టళ్లలో అనుభవిస్తున్న నరకం, ఎవరు వింటారు మా గోడు!

అదేమంటే వసతి సౌకర్యాలు బాగాలేదని హాస్టళ్ళను రద్దుచేసి, మా నోళ్ళు కొట్టాలని చూస్తున్నారు. అంటే హాస్టళ్ళను సక్రమంగా నిర్వహించడానికి అధికార్లకు చేతకాదనేనా అర్థం? ఏవో ప్రజాహిత కార్యక్రమాలు చేస్తామని డంబాలు కొట్టడం కాదు, ఆచరణలో చూపాలి.

నెల్లూరు విద్యార్థులు

★

సంస్మరణ •

1974 సంవత్సరం నవంబరు 11 తేదీ

మమ్ములనందరిని దుఃఖసాగరమున ముంచి దివంగతులైన

టి. వి. రమణారెడ్డిగారికి

శ్రద్ధాంజలి ఘటిస్తూ

-కుటుంబ సభ్యులు

గర్వపడాల్నా? సిగ్గుపడాల్నా!!

జిల్లాలో అక్షరాస్యతా ఉద్యమం ద్వారా ఈ సంవత్సరం 11 లక్షల 45 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన పథకం... ప్రస్తుత సంవత్సరం ... 25 లక్షల రూపాయలు ఖర్చయింది. ఇది గర్వపడవలసిన విషయమా, సిగ్గుపడవలసిన విషయమా మీరే ఆలోచించండి. జిల్లాలో 320 ... కార్మిక సంఘాలు, 103 ... పత్రాలు ఉన్నాయి; 4979 మంది ... కార్మికులు ... ద్వారా ఉపాధి పొందుతున్నారట.

నగరంలో నగారా!

ఆంధ్రప్రదేశ్ రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య నెల్లూరు శాఖ నగరంలో నగారా ... నవంబర్ ... ఆదివారం జరిగింది. సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. వి. రమణయ్య అధ్యక్షత వహించారు. కళాకారులకు స్థలాల ఇవ్వడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. భాష్యకారాచారి.

నెల్లూరు సంగతులు

వృద్ధ కళాకారులకు ఏడాది నుండి వృద్ధాప్య పింఛను అందకలేదు. కళారంగంకోసం జీవితాన్ని అంకితం చేసిన వారిని నిరాదరణకు గురి చేస్తున్నారు. కళాపోషకులు లేక కళాకారుల బ్రతుకు దుర్భరంగా తయారైంది; 16 ఎం.ఎం. సినిమాలు, వీడియోలు వచ్చి దేవాలయాల ముందు కూడా ప్రదర్శిస్తుండడం రంగస్థల కళాకారుల పొట్టకొడుతున్నది అని వక్తలు ఆవేదన వెలిబుచ్చారు. సమాఖ్య సభ్యులు శ్రీ మణిగుప్త, శ్రీ శంకరయ్య, శ్రీ కోటిలింగం మాట్లాడారు.

అన్నదానం

స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా 31 తేదీ నాడు మూలాపేట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

రెసిడెన్షియల్ స్కూలు

కోట మండలంలోని చిట్టేడులో నందమూరి జనపనారకం కాలనీలో గిరిజనులకు ఒక రెసిడెన్షియల్ స్కూలు మంజూరైందట; అతిత్వరలో వెంటనే ప్రారంభమౌతాయని రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డి చెపుతున్నారు. దీనికి 25 ఎకరాల ప్రభుత్వ స్థలం ఇస్తారట.

కృషినగర్ ఉత్సవం

నెల్లూరు మండలం ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో కృషినగర్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవం జరిగింది. మండలాధ్యక్షుడు శ్రీ టి. రమణయ్య అధ్యక్షత వహించారు. జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘాధ్యక్షుడు శ్రీ. కె. ఎల్. నారాయణరావు, మాజీ యం. ఎల్. ఎ. శ్రీ ఆనం వెంకటరెడ్డి, శంకరయ్య, కాంగ్రెస్‌వాది శ్రీ హనుమంతరావు, జర్నలిస్టులు శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమ విశేషాలను, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని వక్తలు సంస్మరించారు. నెల్లూరుజిల్లాకు పొట్టిశ్రీరాములపేరు పెట్టాలని శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు ప్రతిపాదిస్తూ, సభానదుల ఆమోదంతో అవిధంగా ఒక తీర్మానం వ్రాసి మండలాధ్యక్షుడు శ్రీ రమణయ్యకు ఇచ్చారు. ఉపాధ్యాయులు శ్రీయుతులు పెంచలయ్య, నరసింహులు, ఏసుపాదం, బి. రమణయ్య, మండలాధ్యక్షుడు కూడా కవితలు చదివారు. జాతీయ బహుమతి గ్రహీత శ్రీ షేక్ మొహద్దీన్ యోగాసనాలు ప్రదర్శించారు. మండలాభివృద్ధి అధికారి శ్రీ మనోహర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య యోధులకు, కవులకు సన్మానాలు కూడా జరిగాయి.

ఐ. సి. డి. ఎస్. ఉత్సవాలు

సమగ్ర శిశు అభివృద్ధి సేవాప్రాజెక్టు నెల్లూరు శాఖ 12వ వార్షికోత్సవ కార్యక్రమాలు అక్టోబర్ 27 నుంచి 31వరకు జరిగాయి. నేతాజీనగర్ కాలనీలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ శైలేంద్రబాబు అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ శ్రీ ఎం. రవికుమార్ ప్రసంగించారు. ప్రాజెక్టు సూపర్‌వైజర్ శ్రీమతి ఎ. కె. రాజ్యలక్ష్మి వందనాలర్పించారు. ఉమ్మారెడ్డిగుంట అంగన్‌వాడి సెంటర్, బర్మాషెల్‌గుంట, కోటమిట్ట జి. వి. ఆర్. జూనియర్ కాలేజీలో కౌన్సిలర్లు శ్రీయుతులు చిపురుల

—కొరవ 8 వ పేజీలో

సలలిత పదశోభితము
మధుర రసాన్వితము

ముద్దమందారము

[గ్రంథకర్త : జక్కా వేంకటేశ్వరుడు, ప్రాప్తిస్థానము : జక్కా వేంకటేశ్వరుడు, పీవర్సు కాలని, నెల్లూరు - 524002. మూల్యము - ఆరు రూపాయలు.]

రసార్ద్ర హృదయుఁడగు వాల్మీకి మహర్షికి క్రౌంచపక్షులు కవితావేశమును కలుగజేసినట్లు జక్కా వెంకటేశ్వరుఁడికి సమాజములోని హృదయవిదారక సంఘటనలు "ముద్దమందార" కావ్యమునకు దోహదములైనవి. ఈ కావ్యములో ఆరు దళములు గలవు. 1. ఆరాధన, 2. ఆశ్రయము, 3. ఆదరణము, 4. అదృష్టరేఖ, 5. కల్యాణము, 6. దాటువులు.

భగవంతునియెడ భక్తిప్రపత్తులు ప్రతిదినము సమాజములో జరుగుచున్న అన్యాయములు మొదటిదళములో వర్ణింపఁబడినవి. కవిగారి ఆకాంక్ష క్రింది పద్యములో వ్యక్తమగుచున్నది.

"కామినీభోగములమీద- కాంక్షలేదు
అష్టసంపదలిమ్మని- యడుగబోను
గోవిరు తయారనము కనుగొనలనుండి
జాలువారుచు నాపైని చక్కనయ్య"

ద్వితీయదళము-ఆశ్రయము: ఊర్మిళ చిట్టిడు ఒడిసంతులు మొదటి కూతురు, తండ్రి శక్తి కొలది కట్నమిచ్చి ఆమెను పెండ్లిచేయును. దుర్వ్యసనములకు లోనైన భర్త, గయ్యాళి అత్త ఊర్మిళను బాధింపసాగిరి. ఈ వ్యధను భరింపజాలక ఊర్మిళ పాడుబడిన దుర్గాదేవి ఆలయము కెంత ఆత్మహత్యాప్రయత్నమునకు పూనును. ఇంతలో దయార్ద్ర హృదయుఁడగు శంకరరావు ఆమె ఆత్మహత్యాప్రయత్న వివరములు తెలిసికొని, ఆమెను [illegible] స్వీకరించాడు. ఊర్మిళ తండ్రిని, చెల్లెల్ని, తన ఇంటికి తీసికొనిపోయి ఆదరించును.

గ్రంథ సమీక్ష
* * *
నాళాటి పెంచలరెడ్డి

తృతీయదళము-ఆదరణము : గ్రామకక్షలలో రామునికొడుకు మరణించును. పచ్చి గడ్డి కోయుటకుపోయి, కూతురు

—కొరవ 9వ పేజీలో

భీమవరములను భీముడు వరాలిచ్చాడా?

భీమవరములు, ఉదయగిరి, వెంకటగిరి, ఆత్మకూరు తాలూకాలగోను, మనకు సమీపముననుండే కందుకూరు తాలూకాలోను, గోదావరిజిల్లా కాకినాడ తాలూకాలో చాళుక్య భీమవరం, అవికాక కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలలో భీమవరములు అనేకములు వున్నాయి.

ఆత్మకూరు తాలూకాలోని (నేటి అనుమసముద్రంపేట మండలంలోని) భీమవరాన్ని చౌటభీమవరమంటారు. ఉదయగిరి తాలూకాలోని భీమవరానికి యీ భీమవరం కొంత దగ్గరగా వున్నందున, భేదము కనుపించుటకు యీ భీమవరమునకు 'చౌట' విశేషణం తగిలించారు. ఈ గ్రామ సమీపంలో 'చౌడు' పొలాలు వుండుటచేత, చౌట భీమవరంగా వ్యవహారములోనికి వచ్చింది.

ఈ గ్రామాలను వరముగా యిచ్చిన ఆ భీము డెవరు?

లకుకారుడను ఈశ్వరునకు భీమేశ్వరాలయముల పేరిట ఏర్పటచేసిన అనేక దేవాలయములున్నాయి.

పురాణ పురుషుడును, పాండవ ద్వితీయుడును, వృకోదరుడనబడిన భీమసేనుడున్నాడు. ఇతను మహావీరుడు, పూజనీయుడు.

ఊరు-పేరు
వావింటపర్తి కృష్ణరావు

మనలను పరిపాలించిన తూర్పు చాళుక్య రాజులలో (క్రీ. శ. 624-1075) మొదటి చాళుక్య భీముడు (క్రీ శ 892-921) రెండవ చాళుక్య

—కొరవ 9 వ పేజీలో

నెల్లూరు కబుర్లు

విహార్యకుడు

వెంగళరావు వస్తున్నారు

[illegible] 8 వ తేది ఉదయం 10-11 గంటల మధ్య హెలి కాప్టర్లో నెల్లూరు వస్తున్నారు.

[illegible] హెలి కాప్టర్ [illegible] శ్రీ [illegible] రెడ్డి నెల్లూరులో [illegible] ఉన్నారు.

మంత్రి రామచంద్రయ్య

[illegible] మంత్రి శ్రీ [illegible] [illegible] నెల్లూరు [illegible]

మాగుంట అరెస్టు

[illegible] శ్రీ [illegible] ఆర్. కె. ప్రసాద్‌ను [illegible] రెడ్డి [illegible] [illegible] ప్రసాద్ [illegible] ఉన్నారు.

కమిషనర్ శ్రీ ప్రసాద్‌ను [illegible] [illegible] 'ట్రాప్' [illegible] [illegible]?

[illegible] ప్రతిష్టలను పెంచదు; [illegible]

[illegible]!

కొత్త కలెక్టరు

ప్రస్తుత కలెక్టరు శ్రీమతి లక్ష్మీ పార్థసారధి భాస్కర్ తన తండ్రి [illegible] కారణంగా సెలవు పొడగిస్తున్నందున, ఆమె 15 తేదిలోగా రాకుంటే కొత్తవారిని కలెక్టరుగా నియమిస్తామని 5 తేది ముఖ్యమంత్రి శ్రీ రామారావు నెల్లూరులో చెప్పారు.

కొత్త కమీషనర్

నెల్లూరు మునిసిపల్ కమీషనరుగా వుండిన శ్రీ ఎస్. జగ్గిరెడ్డి రిలీవయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరులోనే మునిసిపల్ [illegible] జాయింటు డైరెక్టరుగా వుండిన శ్రీ ఎస్. ఎ. సత్తార్ కొత్త కమీషనరుగా ఛార్జి తీసుకున్నారు.

జగ్గిరెడ్డిగారు [illegible] ఏమైనా [illegible] మునిసిపాలిటీ [illegible]!

సత్తార్‌గారు మునిసిపల్ కమీషనర్ పదవికి కొత్త [illegible] రమేష్‌రెడ్డి [illegible] వుంటారు!

డెయిరీ సమావేశం

నెల్లూరు జిల్లా డెయిరీ రైతుల సమావేశం 15 తేది ఉదయం 9 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ హాలులో జరుగుతుంది. శ్రీ [illegible] శ్రీ కె. శ్రీరామకృష్ణయ్య [illegible] పాల్గొంటారు; జిల్లా రైతాంగం [illegible] సోమశిల ఎస్. ఇ. శ్రీ నారాయణరాజు కోరుతున్నారు.

మరణం

మంచితనానికి మారుపేరుగా, [illegible] పొంది, పెద్ద పెద్ద [illegible] శ్రీ కళాపీఠి రామయ్య (రామ ఎలక్ట్రికల్ వర్క్స్) గుండెపోటుతో 1 తేది అనుపులు బాశారు.

ఆయన వయస్సు 73 సంవత్సరాలు. ఆయనకు భార్య, [illegible] కుమార్తెలు వున్నారు.

[illegible] రామయ్య [illegible] పాలుపంచుకుంటున్నాము.

అశ్రుతర్పణం

మాకు పూజ్యులు, దైవసమానులు మా [illegible] మా [illegible]

డాక్టర్ పచ్చిపాల శ్రీనివాసులురెడ్డిగారి

[illegible]

కొణిదేటి వెంకటశేషయ్య, సులోచన, శ్రీలక్ష్మి, శ్రీకృష్ణ

[illegible]

ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య

లిమిటెడ్ – నెల్లూరు.

[illegible] 3245/D/85 తేది 8-11-87

నోటిఫికేషన్

నెల్లూరు [illegible] కొటేషనులు కోరబడుచున్నవి.

1) [illegible] పాలు మరియు పాల పదార్థములు [illegible] విక్రయించవలెను.
2) కొటేషనులలో పాల్గొను వారు [illegible] క్రింద రు. 10,000/- డి.డి./[illegible] మేనేజింగ్ డైరెక్టర్ ఎ. పి. డి. డి. సి. యఫ్. లిమిటెడ్ నెల్లూరు వారిపేర తీసి జతపరచవలెను.
3) పాల విక్రయముపై ఒక లీటరుకు 0-05 పై. [illegible] 1 కిలోకు రు. 1.60; [illegible] 1/4 లీటరుకు 0-20 పై మరియు శక్తి [illegible] 1 కి 0-35 పై; [illegible]
4) [illegible]
5) కొటేషనులలో [illegible] ప్రస్తుతము [illegible] రు. 2052/- ([illegible]) [illegible]

కావున కొటేషను [illegible] పూర్తి వివరములతో డి.డి./పి.ఒ. [illegible] 16-11-87 తేది 3 గం||ల లోపు [illegible] కొటేషనులు [illegible] 4 గం||లకు [illegible] ఇతర వివరములు [illegible]

జాయింట్ డైరెక్టర్

శ్రద్ధాంజలి

నా చిరకాల మిత్రుడు నా శ్రేయోభిలాషి, అందరిచేత మంచివాడనిపించుకున్న

శ్రీ కళాపీఠి రామయ్యగారు

(ఎలక్ట్రిక్ రామయ్య)

నాకు శాశ్వతంగా దూరమైనా వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి

ఎం. వేణుగోపాల్ నాయుడు

వనంతలవీధి-నెల్లూరు

శ్రీ సాయి భక్త మండలి

గాంధీనగర్ – నెల్లూరు-1.

నూతన కార్యవర్గమునకు జరుగనున్న

ఎన్నికల నోటీసు

పై మండలి నూతన కార్యవర్గ ఎన్నికలు 6-12-1987 ఆదివారం ఉదయం గం. 10-00 నుండి 4-00 వరకు శ్రీ షిర్డి సాయిబాబా మందిర ఆవరణలో జరుగును. సభ్యులు అందరు ఎన్నికల కార్యక్రమములో పాల్గొనవలసినదిగా తెలుపడమైనది.

కార్యవర్గ సభ్యుల వివరం :

1. అధ్యక్షుడు 4. సంయుక్త కార్యదర్శి
2. ఉపాధ్యక్షుడు 5. కోశాధికారి
3. కార్యదర్శి 6. కమిటీ సభ్యులు 5 మంది

పై పదవులకు పోటీ చేయదలచినవారు సాయిబాబా మందిర కార్యాలయ గుమాస్తా వద్ద రు. 2-00 లు చెల్లించి నామినేషన్ దరఖాస్తు ఫారము లను 10-11-1987 తేది నుండి పొందవచ్చును. ఒకరు నామినేషన్ దరఖాస్తు ఫారములో ఒక కార్యవర్గసభ్యుని మాత్రమే ప్రతిపాదించుటకు గాని, బలపరచుటకు గాని చేయవలెను. [illegible] నామినేషన్ దరఖాస్తులు చెల్లవు.

1) నామినేషన్ దాఖలు చేయవలసిన తేది 12-11-87 ఉదయం 10గం నుండి తే 16-11-87 సాయంత్రం 4-00 వరకు.
2) నామినేషన్ల పరిశీలన తేది 17-11-87 ఉదయం 10 గం టలకు.
3) నామినేషన్ల ఉపసంహరణ తేది 19-11-87 సా|| 4 గం. వరకు.
4) ఖరారు కాబడిన నామినేషన్ల లిస్టు తేది 20-11-1987.
5) ఎన్నికలు 6-12-87 తేది ఆదివారం ఉ|| 10 గం నుండి 4 వరకు.

పై కార్యక్రమములు శ్రీ సాయిబాబా మందిర ఆవరణలో జరుగును. ఓటర్ల జాబితా కోరువారు రుసుము రు. 40/-లు చెల్లించి పొందవచ్చును. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించబడును.

కె. రాజగోపాలరెడ్డి, (మేనేజర్/ [illegible])

అక్టోబరులో తప్పిపోయింది; నవంబరులో వచ్చింది!

[illegible]

తుఫాను నష్టాలు : (మొదటిపేజి తరువాత)

[illegible]

... ఒక పదును): కోవూరు 391, ఉదయగిరి 218, ఆత్మకూరు 193, సూళ్లూరుపేట 173, పొదలకూరు 129, కావలి 115, రాపూరు 77, గూడూరు 67, [illegible]

[illegible] ★

కళాకాదు, వ్యాపారమూకాదు

సినిమా జూదమైపోయింది!

సినిమా మొదట్లో కళగా ఉండేది. దర్శక [illegible] [illegible] చిత్రాలతో [illegible] దర్శక నిర్మాతల ప్రధానోద్దేశ్యంగా ఉండేది. చిత్రాల ప్రజలను వినోదంగా ఆకర్షించడంతో బాగా డబ్బు చేసుకో వచ్చునే ఆశతో అనేక వ్యాపారులు కూడా సినిమాల తీయటం మొదలెట్టారు. తయా రయ్యే సినిమాల సంఖ్య ఎక్కువవడంతో వాటిల్లో క్వాలిటీ తగ్గింది. పేరుపోసిన బేనర్లలో అగ్రశ్రేణి నటీనటులతో తయా రైన చిత్రాలుకూడా పరాజ [illegible] కల్గించడంతో [illegible] పరాజయం [illegible] నన్ను గిల్లుతూ వచ్చింది. ప్రేక్షకులను ఆక ర్షించడానికి నిర్మాతలు కథ,కథనంకన్నా ఇతర హంగులమీద దృష్టి నిలుపవలసి వచ్చింది. ఇలా మొదట 'కళగా' ఉన్న సినిమా ప్రక్రియ ఆ తర్వాత వ్యాపా రమై, ఇప్పుడు జూదంగా మారింది. లక్కీ తగుల్తుందనే ఆశతో ఏదో ఒక లాటరీ టిక్కెట్టు కొనుక్కున్నట్లు ఏదో ఒక కథ తీసుకుని సినిమాను మొదలుపెట్టేస్తు న్నారు నేడు. దాన్ని ఒక్కో ఏరియాకు ఇంత మొత్తమని కొనుగోలుదారులకు విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులు కూడా జూదంగా భావించే చిత్రాలు కొంటు న్నారు. పెద్ద నటీనటులతో తయారైన ఏ చిత్రమైనా మొదటివారం హౌస్‌ఫుల్ కలెక్షన్లతోనే నడుస్తుంది. కొన్ని చిత్రాలు [illegible] అభిమాన [illegible] [illegible] హౌస్‌ఫుల్ [illegible] మూడోవారం [illegible] అభిమాన

“భామా కలాపం”లో రాజేంద్రప్రసాద్ - రజని

సంఘాలవారికి సోమత ఉండదు. దాంతో నాలుగవవారం వచ్చేసరికి చిత్రం చతి కిలబడిపోతుంది. కొనుగోలుదారులకు పెట్టుబడిలో కనీసం పదిశాతమైనా ఇంకా రమా రావలసి ఉంటుంది. ఆ తర్వాత వి. సి. పి. సెంటర్లలో ప్రదర్శించినా ఆ వచ్చే లక్షలు వసూలవడం గగనమై పోతూంది. ఇక లాభాలమాట పెట్టుబడి మీద వడ్డీ విషయం దేవుడెరుగు! దెబ్బ తిన్నారుగాని కొనుగోలుదారులకు ఈ విషయం తెలీదు. అందుకే ఆ తర్వాత వాళ్ళు చిత్రాలుకొనడం మానేస్తున్నారు. ఈ విషయం తెలియక కొందరు కొత్త కొనుగోలుదారులు రంగంలోకి ప్రవేశిస్తు న్నారు. అందుకే ఎన్ని చిత్రాలు దెబ్బ తిన్నా-ఏన్నో కొత్త చిత్రాలకు ప్రారంభో త్సవాలు జరుగుతున్నాయి. తారలు, దర్శకులు, సాంకేతిక నిపుణుల పబ్బం గడిచిపోతూంది. ఇట్లా తయారవుతూన్న చిత్రాలకు ప్రభుత్వపు అవార్డులు, ఇతర సంఘాల అవార్డులు ఏటా ఇవ్వబడు తున్నాయి! అంతా హాస్యాస్పదంగా తయారవుతోంది తెలుగు సినిమారంగం. అందుకే నేడు సగటు ప్రేక్షకుడు సిని మాలుచూడకుండా సినిమాలు ఆడేతీరును పరిశీలిస్తున్నారు. కొత్త చిత్రాన్ని ఫ్లాప్ చేసి గర్విస్తున్నారు. ఇవన్నీ తెలిసీ కూడా నిర్మాతలు, కొనుగోలుదారులు ఏమీ పట్టించుకోవడంలేదు. అందుకే జూదంగా తయారైంది చిత్ర పరిశ్రమ! ఇట్లా ఇంకా ఎంతకాలం సాగుతుంది? ★

'అన్నా చెల్లెలు'లో శోభన్‌బాబు, రాధిక

ప్రతిపక్షాలపై 'దేశం' సినీ అస్త్రంసంధిస్తూంది!

"నాదేశం" పత్రిక స్థాపనకోసం, తెలుగుదేశం అఖిలభారతంగా వ్యాప్తి నొందించే నిధులకోసం స్థాపించబడిన సంస్థ తేజస్వి ప్రొడక్షన్స్. ఈ బానర్‌లో అసలు మొట్టమొదట "బ్రహ్మర్షి విశ్వా మిత్ర" చిత్రాన్ని రూపొందించాలను కున్నారు ఎన్. టి ఆర్. కాలం కలిసి రానందువల్ల బాలకృష్ణ హీరోగా కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో ఒక సాంఘిక చిత్రాన్ని దీపావళిరోజున రామకృష్ణాసినీ స్టూడియోస్‌లో ప్రారంభించారు. ఎన్.టి. ఆర్ క్లాప్ ఇచ్చారుకూడా. గతంలో పాలక (తె దే) ప్రభుత్వంమీద "మండలా ధీశుడు"లాంటి రాజకీయ వ్యంగ్య చిత్రాన్ని హీరోకృష్ణలాంటివారు తయారు చేస్తే ఇప్పుడు ప్రతిపక్షాలమీద వ్యంగ్యంగా ఈ చిత్రాన్ని తేజస్వి ప్రొడక్షన్స్ తీస్తున్న ట్లుంది. ప్రారంభోత్సవ సందర్భంలో

మద్రాసు సినిమా వార్తలు

బాలకృష్ణచెప్పిన మొదటి డైలాగ్‌కూడా" అది ప్రతిపక్ష రాజకీయం కాదమ్మా. పాలకపక్ష మమకారం!" అని, పరు చూరి బ్రదర్స్ స్క్రిప్టుసమకూర్చిన ఎన్.
—తరువాయి 9 వ పేజీలో

రాజాచంద్ర చావు మిస్టరీగావుంది

దాదాపు పన్నెండు చిత్రాలు డైరెక్ట్ చేసిన రాజాచంద్ర (వయసు 38) మృతశరీరం అక్టోబర్ 30 ఉదయం మద్రాసు కోడం బాకం హైరోడ్‌లో పడివుండగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మొదట ఏ కారు ప్రమాదానికో మృతుడు లోనైవుం టాడని భావించిన పోలీసులకు ఆయన తలమీద బలమైనగాయం కనిపించడంతో అనుమానం కల్గింది. ఎవరో ఆయన తల మీద బలంగా గాయపరిచి హత్యచేసి, ఆ తర్వాత ఆ రోడ్డు ప్రమాదంగా కనిపిం చడంకోసం శవాన్ని అట్లా నడిరోడ్డుమీద పారేసి ఉంటారన్న అనుమానం [illegible] వచ్చారు పోలీసులు. వెంటనే పరీక్ష నిమిత్తం శవం జనరల్ హాస్పిటల్‌కు తరలించబడింది.

రాజాచంద్ర భార్య అంజనీ కుమారి (వయసు 38) కూతుళ్ళు లత (13), సరిత (11). కొడుకు శ్రీనివాసులు (8) ప్రేయసి హాస్యనటి కృష్ణవేణి.

"గురువారం 29 వ తేదీ రాత్రి మా వారు ఇంటికిరావలసిన వేద్యాలు తెచ్చి పడేశారు. భోంచేశాక చిన్న కునుకు తీశారు. రాత్రి పది కొండున్నర ప్రాంతంలో లేచి వెళ్ళిపోయారు. సాధార ణంగా ఆయన ఎక్కడికి వెళ్ళినా చెప్పి పోతుంటారు. ఐతే, కృష్ణవేణి ఇంటికి వెళ్ళేటప్పుడుమాత్రం చెప్పకుండా వెళ్ళడం మామూలు. మా ఇంటినుంచి పది నిమిషాలలో ఆమె ఇంటికి చేరుకో వచ్చు. ఆయన ఆనందమే నా ఆనందంగా భావిస్తూ వచ్చాను" అని పోలీసుల విచా రణలో భార్య అంజనీ కుమారిచెప్పింది.

చాలాకాలంగా రాజాచంద్రకు, ప్రేయసి కృష్ణవేణికి మనస్పర్థలున్నా యని పోలీసులు తెలుసుకున్నారు. గురు వారం రాత్రి 12 గంటల నుంచి వేకువ ఝామున నాలుగున్నర గంటలలోగా రాజాచంద్ర హతమార్చబడి ఉండాలన్న నమ్మకానికి వచ్చారు పోలీసులు.

ఇంకా దర్యాప్తు జరుగుతూంది.

ఇటీవల రాజాచంద్రకు చిత్రాలు కొర వడ్డాయి. కొందరు నిర్మాతలు ఆయన్ని బుక్‌చేసికూడా, ఆ తర్వాత తొలగించు కున్నారు. ఇందుకు ఎంతో బాధపడుతూ వచ్చారు రాజాచంద్ర, "స్వయంకృతాప రాధం" అని అనుకుంటూ వచ్చారు చాలామంది.

ఏది ఎలావున్నా ఈ వయసులోనే అకాల మృత్యువాత పడ్డ రాజాచంద్ర పట్ల ఎంతోమందికి విచారం కలిగింది. ఆయన మృతికి కారణమేమిటో, కారకు లెవరో త్వరలో బయట పడుతుందని కుతూహలంతో ఎదురు చూస్తున్నారు ఈ సినిమా పరిశ్రమలోనివారు.

దాదాపు పదేళ్ళ క్రితం విజయ బాపి నీడు "బొమ్మరిల్లు" చిత్రంద్వారా డైరె క్టర్‌గా పరిచయమైన రాజాచంద్ర కన్న డంలో కొన్ని చిత్రాలు డైరెక్ట్ చేశారు. ఒక కన్నడ చిత్రాన్ని స్వయంగా నిర్మిం చారు కూడా.

ఈయన అసలు పేరు తెక్కా వెంక టేశ్వరరావు. ప్రకాశం జిల్లాలోని ఇంకొల్లు జన్మస్థలం. ★

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. No. 33 of 86 O. S. No. 1282 of 81

శ్రీ వై. శ్రీలక్ష్మి రెప్రెజెంటెడ్ బై హర్ జనరల్ పవర్ ఆఫ్ ఎటర్నీ ఏజెంటు వై. వి. చలం -డి. హో.

మరియు

1) గాయం కమలమ్మ మరియు యితరులు -జెడ్జిమెంటు డెటార్స్

పై నంబరు దావాలో డిక్రీహోల్డరు జె.డి.ల యొక్క క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయించుటద్వారా డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు దర ఖాస్తు దాఖలు చేసియున్నారు. కోర్టువారు వేలంవేయించుటకు 23-11-87 తేదీగా నిర్ణయించి యున్నారు. కనుక 23-11-87 తేదీన ఉదయం 10-30 గంటలకు పదరు ఆస్తిని కొనదలచుకున్న వారు పైన ఉదహరిం చిన కోర్టు ఎదుట హాజరయి వేలంపాటలో పాల్గొనవచ్చును.

– షెడ్యూలు –

1) నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషను-నెల్లూరు సబ్ రిజిస్ట్రేషను-నెల్లూరు టౌను రంగనాయకులపేట (తేరు వెనుకనందు) అనకట్టరోడ్డు-పాత డోర్ నంబరు 152/2 వార్డు నం. 8 యిల్లు యింటియొక్క ఖాళీస్థలం షరమరగావున్న స్థలం 20 అంకణములు (133.786 చ.మీ)న్నూ మరియు 10 అంక ణాల మిద్దె యిల్లు కట్టుబడియున్నూ ఈ క్రింది హద్దులతో కల్గియున్నది

తూ) పన్నూర్ జైనాబీబి ద) చిత్రకూటముయొక్క కాంపౌండు గోడయున్నూ ప) వీరరాఘవులయొక్క స్థలమున్నూ ఉ) యిల్లు యింటి స్థలము షేక్ గౌస్ సాహెబ్‌గారిదియున్నూ

అమీనా విలువ రూ. 30 000/- డి.హో. విలువ రూ. 7000/-

2) నెల్లూరుజిల్లా రిజిస్ట్రేషను-నెల్లూరు సబ్ రిజిస్ట్రేషను-నెల్లూరు టౌను రంగనాయకులపేట (తేరు వెనుకనందు) అనకట్టరోడ్డు పూరి యిల్లు మరియు యింటి ఖాళీస్థలము యొక్క నంబరు 167 వార్డు నం. 8-14 అంకణ ములు (33 648 చ మీ) ఈ క్రింది హద్దులు కల్గియున్నది.

తూ) కోనూరి సుబ్బరామయ్య యింటి గోడయున్నూ ద) [illegible] గోడయున్నూ మరియు నేలటూరి రామానుజాచారి యింటి గోడయును కల్గి యున్నది ప) గాయల వీరరాఘవుల యిల్లు మరియు ఖాళీస్థలం ఉ) ఉమ్మడి గోడయున్నూ కల్గినది

అమీనా విలువ రూ 6000/- డి హో. విలువ రూ 3000/-

మునిసిపల్ టాక్సు బాకీ వగైరాలు మినహాయించి

డి. హనుమంతరావు

డి హో. తరఫు అడ్వకేటు

కావలి సబ్ జడ్జి కోర్టులో

A. S. 6/87

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - వాది
వంటేరు ప్రసూన వగైరా - ప్రతివాదులు
దేవరపల్లి నారాయణమ్మ,
W/O. హరనాథరెడ్డి,
పాతూరు బ్రాహ్మణక్రాక, కావలి తాలూకా
అనువాదికి

ఈ నంబరున వాది మీపైన అప్పీలు పెట్టియున్నందున మీకు నోటీసు నిమిత్తము 26-11-87 తేదీకు వాయిదా వేయబడియున్నది. ఆ దినము పగలు 10-30 గంటలకు పై కోర్టు గారి ఎదుట మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు వ్యతిరేకముగా ఏకపక్షముగా తీర్మానించబడునని యిందువల్ల మీకు తెలియజేయడమైనది.

– వి. రామకృష్ణగారు
వాది అడ్వొకేటు

శివారెడ్డి పద్యాలు

తుపాను (శేగుంటపాడు)

ఆకాశ మంతా పాతము, కూలిపోయాయి
తుక్కు తుక్కు, అరటితోటలు పూర్తి
పాళంగా నష్టపోయాం. శేగనపాడు
ముఖము ప్రేంతేసి నుంచదామా?

కరవు కాటకాల కష్టాల కష్టాలు
ఏటి గాలి మీ ఏవి చెప్పుతు
పేదరైతు బతుకులార ఆక విప్పి
తెమ్మదిస్తే గుండె చీకాట్లి!

ఎన్నికలు సాధనికిల్చి ఉన్నారు
ఏటి కోట్లుకోట్ల ఎక్కడికెళ్ళి
నా భువికప్పవక్కా? నాశన వినుంది
నందిరక్క భారి తంతకక్క!

ఎంక్వైరి

ఎన్టీరామారావు ఏంతక్కనేకాదో
ఏమి కారణమ్మో స్వామిరెడ్డిక
ఎక్కవలసి త్వరలో ఎంక్వైరి హైకోర్టు
అర్థరంటు ఎంత అప్రతిష్ఠ!

ఊడిపోతెయేమి వుంటేమి యీముంద
మోపికోల్క ముష్టిమూర్తినాలు.
రాజీనామ గోకింతి రామారావు!
అవసరమును రెన్ను అవసరమ్ము!

రాష్ట్రపతి పాలన

ఇతినిరూరు రాష్ట్రపతిపాలన,
యియ్యాంధ్ర
రాష్ట్రమునకు, వకీలనాదాదు
యుంతిపెండియన్ను గండమ్ము యాలిస్తె
నెత్తిమీదకొస్తది నెగటువేస్తె!

న్యూస్ పొయిట్రీ
వేవకొమ్మ గోపాలరావు

గోపాలరెడ్డి

బెజవాడ గోపాలరెడ్డి
కాల అంతరాలను చూస్తూ
హుందాగా కాలంగడుపుతున్న
మహామనీషి.
నిరంతర సాహితీ వ్యాసంగంలో
ఆత్మానందాన్ని మళవిస్తూన్న
రాజకీయ ఋషి!!!

గంగాధరం

స్వగతంలో
మాజీ.... గంగాధరం :
ఎక్కడిది కలకలం దక్కను?
ఏమిటి నానుచేసిన నేరం?
డామిట్.... ఉదరలేదు రాయబారం
కథ అడ్డం తిరిగిందికద్దయ్యు....

ఆర్టీసీ బస్సు

జాతీయం పేరుతో
రద్దయింది ప్రైవేటు యాజమాన్యం
ఆర్టీసీ వరి మళ్ళీ
ఏడ్చిముత్తుకున్నా సౌకర్యాలు శూన్యం!
రోడ్డుమీదే గంటలకొలది
దాని బస్సులకోసం నిరీక్షణ
తెలుగు ప్రయాణీకులకు
పాపం! నరకత్ర శిక్షణ....

వర్ధమాన సమాజం

వర్ధమాన సమాజం
కవిత ప్రశస్తకూనం
కాటలు తీరక్కది ఏటం.
తిక్కన గ్రంథాలయంలో
కొనిపించని గ్రంథ పంపుటాలు
కార్యదర్శి అర్యోగ్ది చేతిలో
వద్దాయి కొన్నాళ్ళు తంటాలు
గ్రంథాలయనగరానికే కలికితురా యి
గ్రంథాలయ వ్యవస్థకే గీటురాయి
క్రమతది దక్కదిద్దితే
ఆలోచించి ఆధునికం చేస్తే
దాని ప్రాశక వైభవాం
పుకరుద్దరంతు నగరు
మవుతుంది మార్గం
ఆలోచిస్తుందా పాలకవర్గం?

కందివప్పు

కందిపప్పు ధర
ఆకాశాని కెగసింది
సామాన్యుని నరదా
పగంలోనె మిగిసింది

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాయి)

సహన, ఎ దశరథకుమారి, కుమారి చక్రధరబేల అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ప్రాజెక్టు ఆఫీసులో ఎగ్జిబిషనను మున్సిపల్ ఛేర్మన్ శ్రీ బి. రమేష్‌రెడ్డి ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి రాజారత్నం ప్రాజెక్టు నివేదిక చదివారు. కోవూరు ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి రోజమ్మ, వైద్యాధికారి శ్రీ శంకరరావు ప్రాజెక్టు సూపర్‌వైజర్లు శ్రీమతి బాలాంబ, కుమారి వి. ఇందురేఖ చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రాజెక్టు కార్యక్రమాలు ఏవిధంగా ఉపకరిస్తాయో వివరించారు. కుమారి కె. జయలక్ష్మి వందనాలు చెప్పారు.

పాఠశాలలేని చోట్లు

విద్యాశాఖ పాఠశాలలు లేని కేంద్రాలుగా గుర్తించిన 15 చోట్ల వెంటనే ప్రాథమిక పాఠశాలలు మంజూరుచెయ్యాలని వెంకటాచలం మం. ప్ర. ప. ప్రభుత్వాన్ని కోరింది. ఆ కేంద్రాలు కనుమూరు హరిజనవాడ, గిరిజనవాడ, నాగులవరం, వక్కలంకాలనీ, కుంకుంపూడి, కంటేపల్లి హరిజనవాడ, ఇనకపాళెం గిరిజనవాడ, హరిజనవాడ, వెంకటకృష్ణాపురం, గుడివాడితోపు, కందలపాడు, ఈదిచెర్లపాడు హరిజనవాడ, తిరగుంట, ఈదగాలి బి. సి. కాలనీ, ఈదగాలికోట హరిజనవాడ. మొన్న 29 తేదిన జరిగిన మం. ప్ర. ప్ర. సమావేశంలో ఈ విజ్ఞప్తి చేశారు. పరిషత్ ఛేర్మన్ శ్రీ మిరియ్య అధ్యక్షించారు. 86 87, 87-88 కు సవరించిన బడ్జెట్ ఆమోదించారు. ఆదాయ, వ్యయాలు 44 59 లక్షలు, 42.99 లక్షలు.

ఐ. టి. ఐ. విద్యార్థులకు ఒక గమనిక

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ. టి. ఐ లలో చేరదలచుకున్న విద్యార్థులు వెంటనే గవర్నమెంటు ఐ. టి. ఐ. ప్రిన్సిపాల్‌నుగాని, దారకానులోని శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ. ఆఫీసులోగాని వివరాలు తెలుసుకోవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ డైరెక్టరు తెలియజేస్తున్నారు.

జైలు ఉత్సవం

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా జైలు ఆవరణలో ఒక సభ జరిగింది. జిల్లా జైల్సు సూపరింటెంటు శ్రీ గురవయ్య, శ్రీయుతులు గోవింద సింగ్, మధుసూదన్‌రెడ్డి, వి. కృష్ణమూర్తి గార్లు తమ ప్రసంగంలో రాష్ట్రావతరణ విశేషాలను, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని గురించి ప్రసంగించారు. గత 31 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని వివరించారు. శ్రీ కృష్ణమూర్తి

బృందం మ్యాజిక్ షో, ఖైదీలు వినోదక నాటిక ప్రదర్శించారు.

పొదుపు దినోత్సవం

ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా మొన్న 30 తేది ఒక సభ జరిగింది. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు

పొదుపు ఉద్యమాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకపోతున్న జిల్లా అధికారి శ్రీ రాజబాబు

కంపెనీ నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ డి. వి. ఎల్. ఎన్ శాస్త్రి అధ్యక్షించారు. నెల్లూరు కలెక్టర్ అధ్యక్షులు శ్రీ టి. ఎ. వర్మ ... ముఖ్యఅతిథి; డి. పి. ఆర్. ఓ. శ్రీ ఎ. విఠల్‌రావు, ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ ఎ. వాసుదేవన్, జిల్లా సేవింగ్సు అధికారి శ్రీ బి. రాజబాబు, నేషనల్ సేవింగ్సు స్పెషల్ తహశీల్దారు శ్రీ ఎన్. కోటిలింగం ప్రసంగించారు. జిల్లాకు నేషనల్ సేవింగ్సు లక్ష్యం 15 కోట్లు కాగా ఇప్పటివరకు 2 కోట్ల 15 లక్షలు సాధించినట్లు జిల్లా సేవింగ్సు అధికారి చెప్పారు.

ఎ. ఐ. టి. యు. సి. కోర్కెలు

బస్సులను జాతీయం చేసేటప్పుడు ప్రైవేటుబస్సు షెడ్లలో పనిచేస్తున్న ఐ. టి. ఐ. అర్హత కలిగిన మెకానిక్కులను ఆర్. టి. సి.లోకి తీసుకోవాలని జిల్లా ఎ. ఐ. టి. యు. సి. సహాయ కార్యదర్శి శ్రీ పి. మురళీధరరావు కోరుతున్నారు. ఆర్. టి. సి. కార్మికులు వైద్య పరీక్షలకు హైదరాబాద్‌లోని తార్నాక ఆసుపత్రికి మాత్రమే పరిమితం చేయబడివున్నారు. దీనివల్ల గుండె జబ్బులు, కళ్ళకు ప్రమాదాలు, ఇతర రకాల తీవ్రమైన ప్రమాదాలు, జబ్బులకు గురైన కార్మికుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగావుంది. కాబట్టి ఈ ఆస్పత్రి సౌకర్యాన్ని వికేంద్రీకరించి, ఆయా రీజియన్ కేంద్రాలలోవున్న ప్రభుత్వ ఆస్పత్రుల దాక్టర్ల వద్దకువెళ్ళి పరీక్ష చేయించుకోడానికి అధికారికంగా అవకాశం కల్పించాలనికూడా కోరుతున్నారు.

ప్రయాణీకుల సౌకర్యాలను, బస్సుల వేళలను మెరుగుపరచడానికి ఆర్. టి. సి.లో డిపోస్థాయి సలహా సంఘాలను వేస్తామని రవాణామంత్రి ప్రకటించడం అభినందనీయం; ఈ సలహా సంఘాలలో కార్మిక సంఘాల ప్రతినిధులనుకూడా సభ్యులుగా చేర్చుకోవాలన్నారు వీరు మరొక దిమాండ్.

★

పినాకినీతీరం

(3 వ పేజీ తరువాయి)

సమన్వయ పర్చే కర్త సమర్థుడైనపడిపోయాడు. తర్వాత ఎన్. సి. తమ్ముడ్ని తిట్టలేదు. 'అన్న'ను అడిపోసుకోలేదు. కాని ఆయనమీద దర్యాప్తునుకున్నారంటే, శ్రీనివాసులురెడ్డి జిల్లాలో బలపడకుండా చేయడానికి, తమ ప్రతికూల వైఖరిని శ్రీనివాసులురెడ్డిచేత గ్రహింపచేయడానికి అత్యుత్సాహము ఆ ఇద్దరిమీద దర్యాప్తునుకొని వుండాలని నా అభిప్రాయం.

ఇప్పుడెందుకు తిరుగా పార్టీలోకి తీసుకున్నారు అంటే ఇదికూడా శ్రీనివాసులు రెడ్డిగారికోసమేనని రాజకీయజ్ఞులంటున్నారు. అంటే శ్రీనివాసులరెడ్డి అధ్యాయం ముగించి, చంద్రశేఖరరెడ్డి అధ్యాయాన్ని ప్రారంభింపజేయడానికని రాజకీయజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఎంతవరకు నమ్మదగి వుందో నాకు సందేహంగానేవుంది. అవకాశవాదంతో ప్రతిష్ఠ కోల్పోయిన తుసిపి పార్టీకి ఏమి వుపయోగపడతాడు? అమాత్రం అలోచన పార్టీ అధినాయకులకు లేదని ఎట్లా అనుకోగలం? ఏమైనా ఎన్.సి. ని పార్టీనుండి బహిష్కరించింది, పునఃప్రవేశం కల్పించింది ఏదో లోతైన రాజకీయ వుద్దేశ్యంతోనే అయివుండాలని నా నమ్మకం.

ఇన్ని పల్టీలు కొట్టిన ఎన్. సి. ని, ఇన్ని అవతారాలెత్తిన ఎన్. సి. ని, ఇంతనామోషీగా వ్యవహరించిన ఎన్. సి. ని ఆయన సన్నిహితులైనా ఎట్లా నమ్ముతారు; ఎట్లా అనుసరిస్తారు. ఆయన్ను ఇంతరచి తమపరువు ఎందుకు పోగొట్టుకుంటారు; ఎన్. సి కి బాల్యమిత్రుడైన పాపిరెడ్డిగారు మాత్రం దీన్ని హర్షిస్తారా? కాలాన్నిబట్టి అవకాశవాదం తప్పనిసరిగా జరిగితేనికి రాదేమోనని నాబోటివాడు అనుకొని కలాన్ని కాగితంమీద పెట్టకుండడం మర్యాదగా వుంటుందేమో?

NSR

సందేహం

విశాఖకార్తె

7-11-87 తేది శనివారం విశాఖకార్తె ప్రారంభం.

నవంబరు తిథులు

7 శని విదియ రాత్రి 8-46 గం వ
8 ఆది తదియ రా 9-33 గం వ
9 సోమ చతుర్థి రా 10-46 గం వ
10 మంగళ పంచమి రా 12-20 గం
11 బుధ షష్ఠి రా 2-14 గం వ
12 గురు సప్తమి రా 4-30 గం వ
13 శుక్ర అష్టమి పూర్తి

-స్వయంపాకుల శ్రీనివాసులు

ముద్దుల మనవడు

కథ కాపీకొట్టినా దర్శకత్వం బాగుంది

ఈనాడు సినిమాకు కథలు వ్రాసే దర్శకులు ఎక్కువవుతున్నారు. వారి కథకు వారే దర్శకులవుతున్నారు. ఈ దారిలో వున్న దర్శకుల్లో మోహనగాంధీ ఒకరు. ఈ కోవలోని కొంతమంది దర్శకుల కథల్లో వ్యంతమనేది కనిపించదు. కథాచౌర్యం కనిపిస్తుంది.

రోజా ఆర్ట్ ఫిలింస్‌వారి "ముద్దుల మనవడు" చిత్రానికి మోహనగాంధీ కథకుడుగా, దర్శకుడుగా బాధ్యతలు నిర్వహించారు. "నర్తకి"- అనే హిందీ చిత్రం ఆధారంగా యీ చిత్ర కథ సాగుతుంది.

భాను (భానుచందర్) వైద్యం చదువుతుంటాడు. వెకిలిగా, వికారంగా విలాస జీవితం గడుపుతుంటాడు. ఈ ఊర్లోని తాత ఆదినారాయణ (జగ్గయ్య) ఆ ఊర్లోని పెద్దవిధంగా గౌరవనీయుడైన మనుషుల ఖనిగా తెస్తూంటుంటాడు.

కనిపిస్తుంది. అక్కడక్కడా వన్నివేశాల్లో కృత్రిమత్వం కనిపించినా విసుగ పించకుండా చిత్రం హుందాగా సాగుతుంది. రంగస్థలనటి హేమలతను కిరాయి భార్యగా భాను ఇంటికి తీసుకొచ్చినప్పటినుంచి కథ మంచి మలుపు తిరుగుతుంది బాగా వేగం గూడా పుంజుకుంటుంది. కాని అక్కడ ఒక ధర్మసందేహం కలుగుతుంది తన మనవడు మంచివాడు కావాలని కోరుకునే తాత తనకు చెప్పకుండా భాను పెళ్ళిచేసుకొని భార్యను ఇంటికి తీసుక వచ్చిన సన్నివేశం తాతకు మరోసారి "గుండెపోటు" రావలసినంతటి తీవ్రమైనది. కాని అలాంటిది జరగకపోవటం చేమిటి?

కిరాయిభార్యగా హేమలత ఇంట్లో ప్రవేశించి ఆదినారాయణ అభిమానం సంపాదించడం, అదేవిధంగా భాను ప్రవర్తనలో మార్పు తీసుకురావటం, భాను

హరి పాత్రకు న్యాయం చేకూర్చారు వేలు. మిగతాపాత్రల్లో పి. యల్. నారాయణ, కుర్రకేల సుధాకర్, ఏలేశ్వరం రంగా, వాళపల్లి కృష్ణవేణి, వై. విజయలు పాత్రోచితంగా నటించారు.

జంధ్యాల, కాశీ విశ్వనాధల మాటలు రసవత్తరమైన మాటలు చిత్రానికి చాలా బలం చేకూర్చాయి. మంచి భలోక్తులు విని రాదు. వేటూరి పాటల్లో "ప్రేమిస్తున్నావా-అన్నది వినవచ్చింది. ఈ పాట చిత్రీకరణ చక్రవర్తి సంగీతంలో రసవత్తరంగావుంది. చిత్రానికి మరోహంగు ది. ప్రసాద్‌బాబు ఛాయాగ్రహణం. ప్రతి దృశ్యాన్ని కన్నులపండువ చేశాడు ★

"కట్నమనుగుట మగవాని కిచ్చుటెల్లుకే" ఈ మాటలు విని పెండ్లికొడుకు పెండ్లి కియ్యకొనక తిరిగిపోయెను.

షష్ఠదళము - చాటువులు : అవప్ర రత్నకవిగారు రచించిన చాటువులు తమ జీవిత దృశ్యాలన్ని వివరమొనరించుచున్నవి మచ్చుకు-

"వాక్పుమత్కారమెరగనివాని యెతల
అఖిలశాస్త్రోక్తయనము నిరర్థకంబు
అలమజాత్యంధుడగువాని యెట్టియెదుట
నిలువుటద్దంబునిలిపిన ఫలముగలదె?"

కావ్యమంతయు సంలలిత పదశోభితమై తనరారుచున్నది కావ్యమందలి మధుర రసమును తనివితీర గ్రోలవలెనని రసజ్ఞశేఖరులకు నా మనవి. ★

ఊరు-పేరు

(4 వ పేజీ తరవా)

భీముడు (934-945) జటా చోళ భీముడు (973-1001) వున్నారు. వీరు రాజరాజ నరేంద్రునకు పూర్వీకులు

పూర్వచాళుక్యులు, వేంగీచాళుక్యులు అని తూర్పు చాళుక్యులకు మరియొక పేరు.

వేంగీ మండలమునకు హద్దులు ఉత్తరమున మహేంద్రగిరి, తూర్పున సముద్రము, పశ్చిమం శ్రీశైలం, దక్షిణాన శ్రీ కాళహస్తి. కనుక మనజిల్లాకూడా వేంగీ మండలంలో వుంది.

కాకినాడ తాలూకాలోని భీమవరాన్ని చాళుక్య భీమవరం అని పిలుస్తున్నారు.

రెండవ చాళుక్య భీమునికి రాజభీమ, బృహత్‌భీమ, విష్ణువర్ధన యిత్యాది బిరుదములున్నాయి.

మన జిల్లాలోని భీమవరాలలో భీమేశ్వర దేవాలయములు లేవు.

పురాణ పురుషుడగు భీముని వరము యిచ్చటివారు కోరియుందురా! ఆయన ఎప్పటివాడో కదా!

కనుక మనలను పరిపాలించిన రెండవ చాళుక్య భీముని పేరుమీదుగా యీ గ్రామములుండవచ్చు కాననాధారాలు లేవు! ★

సమీక్ష: గ్రిద్దలూరు గోపాలరావు

ఆ ప్రయత్నంలో ఆదినారాయణకు రెండుసార్లు గుండెపోటు వస్తుంది దానికి సరైన వైద్యం భాను వివాహం చేసుకొని మంచిదారికి రావడమేనని డాక్టర్ సలహా యిస్తారు. భానుకు పెళ్ళి చేసుకోవటం ఇష్టంలేదు. తాతగారి ప్రీత్యర్థం హేమలత (శోభన) అనే ఒక రంగస్థల నటిని తన భార్యగా నటించమనికోరి ఆమెను తన భార్యగా ఇంటికితీసుకొస్తాడు భాను ఇంకో నటుడు నరహరి(వేలు)హేమలతతండ్రిగా నటిస్తాడు. హేమలత కిరాయి భార్యగా భాను ఇంట్లో ప్రవేశించినప్పటి నుంచి ఆమె తన మంచి ప్రవర్తనతో ఆదినారాయణ అభిమానంసంపాదించుకుంటుంది. అంతే కాకుండా భానునుగూడా సన్మార్గంలో పెడుతుంది. ఆమె నడవడి నచ్చిన భాను ఆమెను నిజంగానే భార్యగా స్వీకరిస్తాడు

ఇందులో రామాయణంలో పిడకల వేటలాగా కొంత విలనీ గూడా వుంది. తన కూతుర్ని భానుకు భార్యగా చేసి ఆదినారాయణ ఆస్తి కొట్టెయ్యాలని జనవయ్య (పి. యల్. నారాయణ) కుట్ర పన్నుతాడు. అదేవిధంగా రఘువయ్య (ఏలేశ్వరం రంగా) అనే జకీయవేత్త స్థానిక రాజకీయాల్లో ఆదినారాయణ పలుకుబడి తగ్గించాలని ప్రయత్నిస్తాడు హేమలత తండ్రి పెద్దగా ... కట్టి ... హేమలతను, భానును కలిపేస్తాడు ఇదీ కథ.

మోహనగాంధీ కథను, సన్నివేశాలను నేర్పుగా నడిపాడు. దర్శకత్వంలోని నైపుణ్యం, సంభాషణలోని చాతుర్యం వల్ల చిత్రం ఆద్యంతం నాణ్యంగా

ఆమెను ప్రేమించి భార్యగా స్వీకరించటం ఆహ్లాదకరంగావున్నాయి. వైద్యకళాశాల దృశ్యాలు, విద్యార్థుల కోతి చేష్టలు యువకులకు ఉత్సాహంగా తోస్తాయి. హేమలత నకిలీ తండ్రి నరహరి హేమలత మీద నిజమైన తండ్రి భావాన్ని పెంచుకొని విలన్లను ఎదురు దెబ్బతీసి హేమలతజీవితాన్ని సరిదిద్దటం గూడా బాగుంది.

రంగస్థల కళాకారులపట్ల చులకన భావం పెంచుకోవటంలో అర్థంలేదన ఒక వివరణ అందించారు ఇందులో.

ఆదినారాయణ, హేమలత, భాను, నరహరి పాత్రలు చిత్రానికి నాలుగు స్తంభాలు. ఆదినారాయణపాత్రను పోషించిన జగ్గయ్యది నటనకోఅగ్రతాంబూలం ఈ పాత్రలో జగ్గయ్య తన సత్తా చూపించారు విషాదాన్ని, వినోదాన్ని ఆకర్షణీయంగా మలిచారు. ఆ తర్వాత హేమలత పాత్ర కిరాయి భార్యగా ఆదినారాయణ ఇంట్లో అడుగు పెట్టినప్పటినుంచి యీ పాత్ర ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఈ పాత్రను శోభన చాలా ముద్దుగా నటించింది హేమలతను ప్రేమించడం ఆరంభించినప్పటి నుంచి భాను పాత్ర ప్రేక్షకుల కళ్ళముందు నిలుస్తుంది భానుచందర్ ఈ పాత్రను నేర్పుగా పోషించారు. హేమలతకు నకిలీ తండ్రిగా వచ్చిన నరహరి ఆమె మీది దయతో నిజంగానే తండ్రిగామారి ఆమె వివాహానికి అడ్డంకులు తొలగించి ఆమెకు, భానుతో వివాహంజరిపించడంలో ప్రముఖంగా తోడ్పడింది ఈ పాత్ర. నర

గ్రంథ సమీక్ష

(4 వ పేజీ తరవా)

పాముకరచి మరణించును. కొడుకు, కూతురు ఈ విధముగ మరణించినందున తల్లి నిరాహార దీక్షబూని మరణించును. రాముడు కొంతకాలము సుధాకరరెడ్డివద్ద జీతగాడుగా వుండును. సుధాకరరెడ్డి భార్య రాముని నిరాదరించుట, అందుచే సినయరెడ్డిని ఆశ్రయించును, సినయరెడ్డి రాముని ఆదరించును. కర్షకుని కష్టమును గమనించువారు లేరనెడి విషయమును కవిగారిట్లు వర్ణించిరి.

"గుడిని నగరాజకన్యతోఁగులుకుచున్న
వానికెక్కిన కైలాసవాసుఁడేని
అవనిఁబండిన వరిబువ్వ యారగించు
కాని కర్షకకష్టంబుఁ గనఁగఁబోడు"

చతుర్థదళము- అదృష్టరేఖ : కరుణ రసప్రధానమిందలి ఇతివృత్తము సంఘమునకు వెరచిన ఒక అభాగ్యురాలు, కని కరమిసుమంతయులేక కన్నబిడ్డని పేలికలలో చుట్టి దిబ్బలో పారవేసినది. ఆ పసికందు ఏడ్పువిని తిప్పకాల్వకుఁడు ఆ బిడ్డను తిప్పలో ఇంటికితీసికొనిపోయి, పరాలమూటను భగవంతుఁడు తమకు ప్రసాదించెనని, భార్యతో చెప్పెను ఆ బిడ్డను ఆ దంపతులు అల్లారుముద్దుగ పెంచుకొనిరి. వ్యక్తి మనుగడకు అదృష్టమే ప్రధానమని ఈ సంఘటన వలన కవిగారు వివరించిరి.

పంచమదళము-కల్యాణము : వైశ్యకుల సంజాతుఁడైన రావుసాహెబు శ్రీ సుబ్బారావుగారి ప్రథమ పుత్రుఁడు భాస్కరరావు. ఐశ్వర్య సంపన్నులగు వీరితో వియ్యమందగోరి, కనిగిరి నివాసి శ్రీ కనకయ్యశెట్టి తన దత్తపుత్రిక 'లలిత'ను భాస్కరరావునకిచ్చి వివాహము జేయగోరెను. పెండ్లికి ముందే లక్షరూపాయల కట్నము, నగలకు పీసెడు బంగారము ఇవ్వవలెనని సుబ్బారావు కనకయ్యతో చెప్పెను పెండ్లికి వచ్చిన బంధువులలో పలరు, ఇంటరు పరీక్ష రెండుసార్లు తప్పినవానికి లక్షరూపాయల కట్నము, పీసెడు బంగారు ఇచ్చుచున్నారని వ్యంగ్యముగ పల్కెను. ఇంకొక విజ్ఞానవతియగు వనిత ఇట్లు పలికెను

"కట్నమునకై యొంతెతకాకోరుదై
సురభిద్రవ్యమునుగోరు
విన్న తినికృష్టుల్ మెట్టురే భామినుల్"
"భవరీయకీర్తిలతికల్ వింజర
పుష్పించి. ఈ తెలుఁగుఁగడ్డను నింపు
సౌరభముతో దేశాల హర్షింపగ"

మహాత్మాగాంధి, పొట్టి శ్రీ రాములు అనరి తిక్కయశెట్టి ఉద్భవించిన వైశ్యకులము ".." పుట్టి "పెగ్గనూరి ముగ్గలకడ

సినిమా వార్తలు

(7 వ పేజీ తరవా)

టి. ఆర్. కొన్ని సలహాలను ఇచ్చారట కూడా. చిత్రాలద్వారా పరస్పర విందారోపణలు ప్రేక్షకులకు తమాషాగానే ఉంటాయి

దీని తర్వాతే అంటే 1988లోనే తెలుగు, హిందీభాషల్లో "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్ర తయారవుతుంది ఆ తర్వాత "శ్రీనాధుడు" చిత్రాన్ని రూపొందించే సంకల్పంకూడా ఉందట ఎన్. టి. ఆర్‌కు.

మొత్తంమీద ఎన్ టి ఆర్‌కు మళ్ళీ సినిమాలలో నటించాలనే ఉబలాటం అంతకంతకు ఎక్కువవుతూనే ఉంది!

మరో నెల్లూరీయుల చిత్రం

అనం గోపాలకృష్ణారెడ్డి నిర్మించే శ్రీ వెంకటకృష్ణాఫిల్మ్స్ "దొంగపెళ్ళి" చిత్రం షూటింగ్ పూర్తయింది బావ, కాంతి అనుకోని పరిస్థితులలో దొంగచాటుగా వివాహంచేసుకుంటాడు అతడు బావకి కాంతి మేనకోడలవుతుంది అయితే ఆమె ఇష్టంమీదనే తాళికట్టినా- ఆమెను భార్యగా స్వీకరించడానికి బాలు ఎందుచేతో ఇష్టపడలేదు. ఇలా సాగుతుంది ఈ చిత్రకథ. బాలుగా శోభన్‌బాబు, కాంతిగా విజయశాంతి నటించారు ఇంకా సుమలత, గొల్లపూడి మారుతీరావు, దర్శకత్వం: రవిరాజా పినిశెట్టి

పుచ్చి వసంతకుమార్

ప్రథమ వర్ధంతి

నీవు మాకు దూరమై వరహాత్మను చేరి అప్పుడే ఏడాది గడిచింది నీ మధుర స్మృతులను మరువలేక-

పుచ్చి వెంకటశేషయ్య(తండ్రి)
పుచ్చి రుక్మిణమ్మ (తల్లి)
రామమూర్తినగర్-నెల్లూరు

జననం: 7.6.1965
మరణం: 16.11.1986

ప్రాణాలిస్తానంటాడు-పైసా సంగతి ఎత్తడు!

(మొదటిపేజీ తరువాయి)

మరి; అన్నగారి ధోరణినే అలవాటు చేసుకున్నట్లుంది దాను కూడా కాసేపు హైలైట్లు పల్లిందాను కాసేపు అన్నగారు పొగిడారు. తన సంతకంతో ప్రాణమిస్తానని ముఖ్యమంత్రి తిరస్కరించలేదు. తన ప్రతిపాదనలన్నీ అమోదిస్తానని రెవిన్యూమంత్రి స్వతి స్తుంటే ఎన్టీఆర్ చిరునవ్వులు ఒలకబోస్తూ అందరినీ కలయజూస్తుండిపోయారు. సుదీర్ఘ పర్యటనలో కొన్ని లోటు కొందరు తెలి పారు. కాంగ్రెస్‌శాసనసభ్యుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి ఏదో అడగబోతుంటే ముఖ్యమంత్రి సమాధానం చెప్పమన్నట్టు పర్యవేక్షణ అధికారి సుజాతారావుగారిని పిలిచారు.

ఈ సందర్భంలో విలేకరులకు ప్రశ్నలు వెయ్యడానికి అవకాశమే దిక్కులేదు, ముక్తసరిగా, హడావిడిగా తిరిగి మూడుపార్లో సమావేశం ముగించారు.

జిల్లాలో చెరకుతోటలు, అరటితోటలు బాగా దెబ్బతిన్నట్టు తను హెలికాప్టర్‌లో నుంచి చూశాను, రహదారులకూడా పాడైపోయినట్టు తాను గమనించానని ముఖ్యమంత్రి చెప్పారు. 9 వేల ఇండ్లు పూర్తిగానూ, 29 వేలు పాక్షికంగానూ దెబ్బతిన్నాయని రెవిన్యూమంత్రి చెప్పారు; ఇంత హఠాత్తుగా, హెలికాప్టర్ దిగీదిగక ముందే లెక్కవేయడం ఆయన కెట్లా సాధ్యమైందో మరి; కొని సహాయ కార్యక్రమాలు ప్రకటించారు. ఇండ్లు పూర్తిగా పడిపోయిన వారికి రు. 500 లు, చనిపోయినవారి కుటుంబాలకు 5 వేలు నష్టపరిహారం ఇస్తామన్నారు. అయితే చిన్న పిల్లలు చనిపోతే వారికిమాత్రం ఎక్స్‌గ్రేషియా ఏమీ ఇవ్వడం లేదన్నారు. ఇది విచారించదగినవిషయం. చిన్న పిల్లలదిమాత్రం ప్రాణంగాదా. వాళ్ళు ఇరుక్కొన్న అంధులో లెక్కకురారా? ముఖ్యమంత్రికి పసిబిడ్డలపట్ల ఇంత కనికరం లేకపోవడం ఏమిటి?

ఇంత తుఫానులో కొంపాగోడూ పోగొట్టుకుని అల్లాడుతున్నవారికి పది కిలోల బియ్యం, పందరూపాయలు ఇస్తామని ఎన్టీఆర్ ప్రకటించారు, సర్వస్వం కోల్పోయి. దేవుడా అని విలపిస్తున్న వారికి పదికిలోల బియ్యం ఏ మూలకు సరిపోతాయో ఆయనకే తెలియాలి. మర్యాకతో తెలుగుగంగ విషయం ఎత్తుతున్నారు. తమిళనాడును తిట్టిపోశారు.

హఠాత్తుగా సమావేశం ముగించి తిరుగు ప్రయాణమైనారు. హెలిపాడ్ దగ్గర కొంతసేపు ఆపి ఐ.పి. మాట్లాడి 1 15కు హెలికాప్టర్ ఎక్కారు. ఆయనగారితోపాటే శ్రీనివాసులురెడ్డి కూడా పయనమైనారు.

మొత్తానికి ముఖ్యమంత్రి పర్యటన ఒక నాటకంగా, బూటకంగా, ఘోరంగా జరిగింది. ఆయన వచ్చిపోవడంతో అధికార్ల హడావిడి, ఆయన హెలికాప్టర్ ఎక్కి సంతరించి, సంబరం తీర్చుకోవడం తప్ప బాధితులకు ఒరిగిందేమీలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో మరికొన్ని విశేషాలు కనిపించాయి; అవధరించండి.

జిల్లా బాధ్యత అంతా సుజాతారావు భుజస్కంధాలమీదనే

ముఖ్యమంత్రి పర్యటనలో హఠాత్తుగా ప్రత్యక్షమైన మాజీ కలెక్టరు కుమారి సుజాతారావుగారు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. తుఫాను బాధితులకు సహాయ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత యావత్తూ మాజీ జిల్లా కలెక్టరు, ప్రస్తుత విద్యాశాఖ డైరెక్టరుగా వున్న సుజాతారావు భుజస్కంధాల మీదనే వుంచినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రిగారు తరచు తరచుగా 'మన సుజాతారావుగారు వున్నారు. ఈ జిల్లా గురించి వారికి బాగాతెలుసు అవసరమైన సహాయం అంతా వారు అందచేస్తారు' అనడం వినిపించింది. తుఫాను వచ్చి మూడురోజులైనా ఇప్పటివరకూ ఎట్లాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టలేదని శాసనసభ్యుడు కె. వి. సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తేగా ముఖ్యమంత్రి వెనక్కు తిరిగి, చెయ్యి చూపి, 'సుజాతారావుగారూ, ఇలారండి' అని పిలవడం కనిపించింది.

తిరుగుప్రయాణంలో హెలికాప్టర్ ఎక్కబోయేముందుకూడా 'సుజాతారావు గారున్నారు, ఆవిడ అన్నీ చూసుకుంటారు' అని తలమార్లు చెప్పారు.

ఒక దశలో ఆమెను ముఖ్యమంత్రి పొరపాటున కలెక్టరు సుజాతారావు అంటూ సంబోధించారుకూడా. ఆతర్వాత సర్దుకుని ఇదివరకటి కలెక్టరు అన్నారు.

హఠాత్తుగా సుజాతారావుకు ముఖ్యమంత్రి ఇంత ప్రాముఖ్యం ఇవ్వడం అందరినీ ఆశ్చర్య పరచింది. సహాయ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణలో ఆయన ఇన్‌ఛార్జి కలెక్టరు శ్రీ ఎస్. పి. సింగ్‌గారికంటె కుమారి సుజాతారావు గారిపైనే ఎక్కువ ఆధారపడినట్లు కనిపించింది.

సుజాతారావుగారి సమర్థత పట్ల ముఖ్యమంత్రిగారికి మొదట్నుంచీ చాలా నమ్మకం వుంది.

పాదాభివందనం

హెలిపాడ్‌లో ముఖ్యమంత్రి విలేఖరులతో మాట్లాడుతున్నప్పుడు బాలకృష్ణ అభిమానసంఘం వారట, ఒకవ్యక్తి వచ్చి వంగి, అన్నగారి పాదాలకు నమస్కరించాడు; అన్నగారు చిద్విలాసంగా చూస్తుండిపోయారు.

బాలకృష్ణ అభిమాన సంఘాలవారిని కొందరిని మునిసిపల్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి ఎన్టీఆర్‌కు హెలిపాడ్‌లోనే పరిచయం చెయ్యడం ప్రారంభించాడు. అన్నీ కొందరు కొన్నిఅర్థమకూడా పరిచయం చేశారు. ఇప్పుడీ పరిచయాల అవసరం ఏమి ముంచుకొచ్చింది? అయితే తుఫాను దెబ్బతిన్న చేనేత కార్మికులు కొందరు గోడుగోడుమంటూ తమ కష్టాలు చెప్పుకోడానికి ముఖ్యమంత్రిని సమీపించబోగా అన్నగారిని చుట్టుముట్టిన పోలీసులతోపాటు తచ్చాబొక్కాలుకూడా ఆ కార్మికులను పాపం దూరంగా నెట్టేశారు.

దాశరధి ఇకలేరు

ప్రజాకవి దాశరధి కన్నుమూశారు. కవిత్వాన్ని ఆడంబరాలకు గాక, పేదలలో కాన్ని ప్రతిబింబించడానికే అహరహమూ తన కలాన్ని కదిలించిన దాశరధి 5 తేది ఉదయం శాశ్వతంగా విశ్రాంతి తీసుకొని పైలోకానికి వెళ్ళిపోయారు. ఆస్థాన కవిగా, సినీరచయితగా ఎన్నో పదవులు అలంకరించినా నిరాడంబరంగానే జీవనపథం కొనసాగించడం ఆయనకొక్కరికే చెల్లింది.

అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం ఆయన మనకిచ్చిన అమూల్యకావ్యాలు. ఆయనకు 61 ఏళ్ళు; ఆయన జీవితానికి నూరేళ్ళు నిండాయి; ఆయన కవితలు మాత్రం చిరంజీవులు.

ప్రాణమిస్తానంటాడు పైసా ఇస్తాననడు

తుఫాను బాధితులకు మీరేమిస్తున్నారు అని ముఖ్యమంత్రిని విలేఖరులడిగినప్పుడు "నా నెలజీతం ఒక్కరూపాయే కదా!" అన్నారు. అది ఆయన సమాధానం. ఆ ఒక్కరూపాయే ఇస్తారా అంటే ఆయనకు ఆవేశం ముంచుకొచ్చి 'అవసరమైతే నా ప్రాణమే ఇస్తా!' అని గర్జించారు. ఆయన ప్రాణం ఇస్తానంటాడు- పైసా ఇస్తానని మాత్రం అనడండీ!

★

●● శ్రద్ధాంజలి

మా అభ్యున్నతికి కృషిచేసిన పూజ్యుడు
మా యింటి ఆశాజ్యోతి

కళాపీటి రామయ్యగారు

(ఎలక్ట్రిక్ రామయ్య)

1-11-87 తేది స్వర్గస్తులైనారు.
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

11-11-87 తేది బుధవారం
నెల్లూరు 17/398 తిప్పరాజువీధిలో
మా స్వగృహమున జరుగును.

జననం : *10-3-1916*
నిర్యాణం : *1-11-1987*

కె. జయలక్ష్మి (భార్య)

కె. నారీనాథ్ (కుమారుడు), కె. గీత (కోడలు), కె. శ్రీనివాస్ (కుమారుడు)

— కుమార్తెలు - అల్లుళ్ళు —

ఏ. ఇందిర, ఏ. కోదండాచారి
ఎస్. రేవతి, ఎస్. ప్రకాశ్
ఏ. జయ, ఏ. వీరభద్రయ్య
కె. సరోజ, కె. వెంకయ్య
టి. లీల, టి. త్యాగరాజన్
కె. నిర్మల (కుమార్తె)

మరియు మనుమలు, మనుమరాండ్రు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001